



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 14, ఆగస్టు, 2025




## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో

# ఇసుక దందా



- ఆంధ్ర నుంచి తెలంగాణ కు ఇసుక రవాణా
- డిడి లేకుండానే ఇసుక వ్యాపారం చేస్తున్న వైన్యం
- వే బ్రిడ్జ్ బిల్లు ఒకచోట, దిగుమతి మరో చోట?
- సమాచారం అందించిన పట్టించుకోని సంబంధిత అధికారులు
- బ్లాక్ దందా కొనసాగిస్తున్న వ్యాపారాలు పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్

వివరాలు 2 లో..

చంద్రగొండ, సూర్య(మేజర్ న్యూస్)- నిరుపేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పుడూ...? ఎలా పూర్తి అవుతుందో...? ఎంత ఖర్చు అవుతుందోనని ఓ వైపు లబ్ధిదారులు ఆందోళన చెందుతుంటే చంద్రుగొండ లో ని ఇసుక వ్యాపారులకు మాత్రం ఈ పథకం కాసుల వర్షం కురిపిస్తున్నటు వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను పంపిణీ చేయాలని సూచిస్తూ తరలింపునకు అనుమతులు ఇస్తుంటే, ఇక ఇదే అదునుగా భావిస్తున్న ఇసుక వ్యాపారులు అక్రమ దందాకు తెరలేపి జేబులు నింపుకునే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది.



2 లో..

## బిర్యాని హెూటల్‌లో

# కల్తీ ఆహారం కలకలం

### ప్రజల ఆరోగ్యం పణంగా... వ్యాపారం

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్లోని ఒక హెూటల్ లో కల్తీ ఆహారం భోజనప్రియులకి వడ్డించిన ఘటన చోటుచేసుకుంది. గతంలో కూడా ఈ హెూటల్లో కల్తీ ఆహారాన్ని వండి పెడుతున్నట్లు ఆరోపణలు వచ్చినా సంబంధిత అధికారులు మౌనంగా ఉండటంతో ఇదే అదునుగా భావించి సదరు హెూటల్ యాజమాన్యం ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి లాభార్జనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన షానవాజ్ తన స్నేహితులతో కలిసి మంగళవారం సాయంత్రం పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని హెూటల్ కి వెళ్ళాడు.





2లో

## ఇదేనా ఇంద్రమ్మ

# రాజ్యం అంటే?

- తాటాకు ఇల్లు అధికారులకి కనపడలేదా..?
- వర్షం వస్తే ఇంట్లోకి నీళ్లు ... భయంతో (అ ) కుటుంబం
- ఇందిరమ్మ ఇల్లు రాలేదని . వాటర్ ట్యాంక్ ఎక్కి హల్చల్.

## మున్నేరు పరిసర ప్రాంతాలను పరిశీలించిన పోలీస్, మునిసిపల్ కమిషనర్లు



సూర్య ప్రతినిధి, ఖమ్మం : ఖమ్మం సమీప వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో,నగరంలో వరద ముప్పు పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు సీపీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్ తో కలిసి కాలగొడ్డు ప్రకాష్ నగర్ ప్రాంతాల్లోని మున్నేరు నది తీర ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ అభిషేక అగస్త్య బుధవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా, మున్నేరు ప్రవాహం పెరుగుతున్న పరిస్థితిని గమనించి, ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాల అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

2లో

# ఏకదాటిగా కూరుస్తున్న వర్షం

### జలమయమైన రహదారులు







పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పెనుబల్లి మండల వ్యాప్తంగా బుధవారం మధ్యాహ్నం నుండి వర్షం దంచికొడుతుంది. ఎకదాటిగా కురుస్తున్న భారీ వర్షానికి పెనుబల్లి మండలంలో వీ.ఎం.బంజర్ లో జాతీయ రహదారి పై వరద ప్రవహిస్తుంది. ద్విచక్ర వాహనాదారులు, పాదచరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజ్ వ్యవస్థ సరిగ్గా లేకపోవటంతో వీ.ఎం.బంజర్ లోని అంతర్గత రహదారులు జలమయం అయ్యాయి.



7లో

## అడవులను సంరక్షించుకుంటూనే

# అభివృద్ధి పనులు చేపట్టాలి

- నెల రోజులలో డొంక రోడ్లు పూర్తి స్థాయిలో మంజూరు
- గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- పోడు భూములలో గిరిజన రైతులు ఆయిల్ పామ్ పంట పండించాలి
- రఘునాధపాలెం మండలం దొనబండ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



7లో

## భారీ వర్షాల నేపథ్యంలో

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- ఆకస్మిక వరదల సమయంలో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం
- అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- తిరుమలాయపాలెం మండలంలోని రాకాసి తండా వద్ద ఆకేరు నది వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సూర్య

గురువారం 14, ఆగస్టు, 2025

# ఇదేనా ఇంద్రమ్మ రాజ్యం అంటే ?

**అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్ ) –** ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో తన పేరు రాలేదని తీవ్ర మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి వాటర్ ట్యాంక్ ఎక్కి చనిపోతానంటూ హల్చల్ చేసిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కొత్త మామిళ్లవారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఊసర్లగూడెంలో బుధవారం నాడు చోటుచేసుకుంది. ఇక గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం. ఊసర్ల గూడెం గ్రామానికి చెందిన జెడ్డి మోహన్ రావు తాటాకు ఇల్లు ఉందని.ఇటీవల జరిగిన గ్రామ సభలో ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేశాడని. అధికారులు విడుదల చేసిన ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో తన పేరు రాలేదని మనస్థాపానికి గురై వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానికి ప్రయత్నం చేశాడని తెలిపారు. దీంతో గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఎలాగైనా ఇల్లు ఇప్పిస్తామంటూ బతిమిలాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితుడు కిందికి దిగాడు. వాటర్ ట్యాంక్ ఎక్కి హల్సల్ చేసిన జెడ్డి మోహన్ రావుని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. బాధితుడికి భార్యతో పాటు ఒక కుమార్తె, కుమారుడుని కలిగి ఉన్నాడు. బాధితుడు యొక్క భార్యని సంప్రదించగా మాది తాటాకు ఇల్లు వర్షం వస్తే ఇంట్లోకి నీళ్లు వస్తాయని, రెండు మార్లు స్థానిక పంచాయతీ కార్యదర్శి వచ్చి మమ్మల్ని మా ఇంటిని ఫోటో తీసుకున్నారని.. అయినా ప్రయోజనం లేదని కంటతడి పెట్టింది. ఇంకా ఆమె మాట్లాడుతూ ఇదేనా ఇంద్రమ్మ రాజ్యమంటే, అర్హత కలిగి ఉన్న ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయరా? మా ఇల్లు అధికారులకు, ఇంద్రమ్మ కమిటీ వాళ్లకు కనిపించలేదా? అని అధికారులను, ఇంద్రమ్మ కమిటీ వాళ్లను ప్రశ్నిస్తూ ఆమె ఆవేదనను వ్యక్తపరిచింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులను కోరింది.

# మున్నేరు పరిసర ప్రాంతాలను పరిశీలించిన పోలీస్, మునిసిపల్ కమిషనర్లు

మొదటి పేజీ తరువాయి



ముఖ్యంగా, మున్నేరు పరివాహ ప్రాంతాల వద్ద ఎల్లప్పుడూ వార్డ్ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది డ్యూటీలో ఉండేలా ఏర్పాట్లు చేయాలని, డ్యూటీ సిబ్బందికి రైన్ కోట్లు, మైకులు, టార్చ్ లైట్లు వంటి అవసరమైన పరికరాలను అందించాలనీ ఆదేశించారు. అదేవిధంగా, 24/7 కంట్రోల్ రూమ్‌ను పూర్తిగా అందుబాటులో ఉంచి, వరద పరిస్థితులపై నిరంతర మానిటరింగ్ జరగాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షించడమే ప్రధాన కర్తవ్యమని, ఎలాంటి అప్రమత్తత లోపం జరగకూడదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ట్రంప్, మోడిల దిష్టిబొమ్మ దగ్ధం




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతి రేక విధానాలకు నిరసనగా స్థానిక కొత్త బస్టాండ్ వద్ద మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని, ప్రభుత్వ రంగ పరిశ్రమలు,వనరులు, అడవులను,సహజ సంపదల ను,స్వదేశీ విదేశీ కార్పొరేట్ సంస్థలకు అమ్మివేస్తున్నదని ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ కబంధ హస్తాల్లో బంధించేందుకు రైతు, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారన్నారు.ట్రంప్ తో చెలిమి కొనసాగిస్తున్న మోడీ దేశాన్ని ట్రంపుకాళ్ల కింద పెట్టి 140 కోట్ల భారత ప్రజల ఆత్మాభిమానాన్ని తాకట్టు పెడుతున్నారని సంయుక్త కిషన్ మోర్చా, కార్మిక సంఘాల నాయకు లు విమర్శించారు. కొత్త బస్టాండ్ సెంటర్ లో రైతు సంఘాలు,కార్మిక సంఘా లు ఇచ్చిన పిలుపు మేరకు కార్మిక రైతు నాయకులు దేవరకొండ శంకర్, ఎస్ఏ నబి, జె.సీతారామయ్య ఎన్.రాజు, డానియల్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, మల్లెల వెంకటేశ్వర్లు, బంధం నాగయ్య,ఆలేటి కిరణ్ అధ్యక్షతవహించగా రాసుద్దిన్, అజయ్, బాస శ్రీను, తాళ్లూరి కృష్ణ, కొండపల్లి శ్రీనివాస్, రావూరి ఉపేందర్ రావు, డి. మోహన్ రావు,కే. రఘు,కే.సీతారాములు, ఏం.మాలు, వి. గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దందా

మొదటి పేజీ తరువాయి

దీంతో ప్రభుత్వ ఆశయానికే కాదు లబ్ధిదారుల ఆశలకు ఇసుక వ్యాపారులు గండి కొడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## బిల్లులపై సర్వత విమర్శలు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక తరలింపునకు అనేక రకాలుగా వ్యాపారులు తమకు అనుకూలంగా బిల్లలు మార్చుకుంటూ ఇసుక ఎక్కడపడితే అక్కడకు దిగుమతి చేస్తున్నారు బిల్లు చంద్రుగొండ మండలానికి కాకపోయినా ఇక్కడ దిగుమతి చేస్తున్నడంపై సర్వత విమర్శలు దారితీస్తున్నాయి ఇలాంటివి పునరావతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు రెవె న్యూ అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కు తూ ఇందిరమ్మ ఇళ్లకు, ఒక్కో వే బిల్లుపై పదుల సంఖ్యలో ఇసుక లారీలో తరలిస్తున్నారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి

ఇంద్రమ్మ ఇళ్ల పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టి దర్జాగా బ్లాక్ దందా కొనసాగిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై అడ్డుకోవాలంటే అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇంత జరుగుతున్న మండలంలో అధికారుల స్పందన కరువైంది. ఇలాంటి వాటికి అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటే మంచిదని స్థానికులు తెలుపుతున్నారు

## పెద్ద మొత్తంలో ముడుపులు

అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్న వారి పేర్లు బహిరంగ మార్కెట్లో జోరుగా ప్రచారం కొనసాగుతుంది వీరు నుంచి కొందరు పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారని ప్రచార జోరుగా కొనసాగుతుంది. ఇలాంటి బ్లాక్ దందాలను సహకరిస్తున్న అధికారులపై సర్వత విమర్శలు అందుతుంది. ఇక నుంచి అయిన అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలను అదుపులో తీసుకొని కేసులు నమోదు చేయాలని స్థానికులు తెలుపుతున్నారు.

# బిర్యాని హోటల్‌లో కల్తీ ఆహారం కలకలం

మొదటి పేజీ తరువాయి



హోటల్లో మంచినీళ్ల బాటిళ్లు, చికెన్ దమ్ బిర్యాని (జంబో ప్యాక్ ఆర్డర్) చేశారు. వచ్చిన ఆహారాన్ని తీరా తిందామని చూస్తే ఒక రకమైన దుర్వాసనతో పాటు దాచి ఉంచిన బిర్యానీని తిరిగి వేడి చేసి సరఫరా చేసినట్లుగా బాధితులు ఆరోపించారు ఇది తిన్న షానవాజ్ అనారోగ్య పాలినబడి ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా చికిత్స తీసుకున్నాడు. తరచూ ఈ హోటల్ లో పాడైన పదార్థాలు, నాణ్యత లేని నూనెలు, కాలం చెల్లిన మసాలాలతో వంట చేయడం వల్ల పలువురు వినియోగదారులు అస్వస్థతకు గురైన ఘటనలు సైతం చోటుచేసుకున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ఉన్న హోటల్ వ్యాపారులు లాభాల కోసం నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అసలు జిల్లా కేంద్రంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా...? లేదా...? అనే అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. కొత్తగా హోటళ్లు తెరవగానే పోలోమని ప్రజలు క్యూ కట్టి వెళ్లకుండా ఆయా హోటళ్ల నాణ్యతాప్రమాణాలు ఎలా ఉన్నాయి...? ఆ హోటల్ కి ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా) నుంచి లైసెన్సు కలిగి ఉన్నారా...? లేదా...? అనే విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉంది. ప్రభుత్వాలు, సంబధిత అధికారులు కూడా ఇష్టారాజ్యంగా వెలుస్తున్న హోటల్ దుకాణాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు తూతూ మంత్రంగా హోటళ్లను తనిఖీ చేయకుండా, నిష్పక్షపాతంగా తాము తనిఖీ చేసేవి విషయాన్ని సదరు హోటల్ యజమానులకు తెలియకుండా తనిఖీలు నిర్వహించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. తమ తనిఖీల్లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు, కాలం చెల్లిన నూనె, మసాలాలు, మాంసం కనిపిస్తే తక్షణమే హోటల్ లైసెన్సులను సైతం రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి వ్యాపారాలు చేస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఇలాంటి ఘటనలు పునరావృతం కావని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి

**అశ్వారావుపేట టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి పేర్కొన్నారు. నాషాముక్త్ భారత్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్తానిక వి కే డి వి కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వల్ల జరిగే అనర్ధాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ నిర్మూలనకు తీసుకునే చర్యలను విద్యార్థు లకు తెలియచేశారు. అనతరం మాదక ద్రవ్యాల నిర్మూలనకై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్ఓ యయాతి రాజు, ఎస్ఐ అఖిల, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వికేడివి కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్ల ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల ప్రజలు సీతారాంపురం నెల్లిపాక పంచాయతీ పరిధిలో రూ 30 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్ల ను శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను గ్రామస్తులకు తెలియపరుస్తూ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని తెలియపరిచారు. మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎం మనిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, డిఈ వెంకటేశ్వరరావు,ఏఈ చక్రధర చారి, పంచాయతీరాజ్ డిఇ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, భూ రెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆవుల రవి, తెల్లం వీరభద్రం, ఎండీ షరీఫ్, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన శ్రీను, కందుల లక్ష్మణ్, హర్ష నాయక్, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, కోలా శశికాంత్, గుర్రం తిరుపతి, రావులపల్లి నరసింహారావు, వల్లేపోగు బాబు, పద్దం నరసింహారావు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న నరేంద్ర మోడీ

## ప్రధానిమోడీ, అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్‌ల దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కేంద్ర కార్మికుల సంఘాలు



**భద్రాచలం,సూర్య (మేజర్‌న్యూస్)-** భారత దేశ ప్రజల ప్రయోజనాలను దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాకు తాకట్టు పెడుతున్న విధానాలకు వ్యతిరేకంగా బుధవారం భద్రాచలం పట్టణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్‌లో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్‌ల దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి, యునైటెడ్ కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు కెచ్చల రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, ఏఐటీయూసీ పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ, ఐఎన్‌టియుసి డివిజన్ నాయకులు ఎస్ శ్రీనివాసరావు ప్రసంగించారు. అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశం నుండి దిగుమతు చేసే సరుకులపై అధిక సెస్సులు వేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నా భారత ప్రధాని నరేంద్ర మోడీ నోరు మెదపకపోవడం దారుణమన్నారు. అమెరికా దిగుమతి చేసుకుంటున్న భారత వస్తువులపై 50 శాతం పన్ను వేస్తామని చెబుతుందని అదే జరిగితే భారతదేశం నుండి ఎగుమతి చేసే అన్ని రకాల వస్తువులు ధరలు పెరుగుదల జరుగుతుందని దానివల్ల ఎగుమతులు చేసేటటువంటి వ్యవసాయ ఆధారిత పంటలు, పారిశ్రామిక రంగం తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామ్రాజ్యవాద కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. భారత ప్రజల ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెట్టేందుకు మోడీ సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నకిరికంటి నాగరాజు, రాయల రాములు, మురళీకృష్ణ, ఏఐఎఫ్ నాయకులు సాధన పల్లి సతీష్ కుమార్, గుంజ రామారావు, పిడిఎస్ యు డివిజన్ నాయకులు శివ ప్రశాంత్, టియుసిఐ నాయకులు భాస్కర్, ఐఎన్ టియుసి నాయకులు మాధవరావు, చంద్రావు, రామ్మోహన్ రెడ్డి, సాంబయ్య, ఐద్వా నాయకులు యుస్తెల జ్యోతి, సత్యవతి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, ఆవాజ్ పట్టణ నాయకులు ఎస్ డి ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు



**ఇల్లందు, సూర్య(మేజర్ న్యూస్) -** రాజ్యసభ సభ్యురాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి జన్మదిన వేడుకలను ఇల్లేందు పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. టిపిసిసి మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి తొలుత కేక్ కట్ చేసి రేణుక చౌదరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ రేణుకా చౌదరి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించారని, ఇందులో భాగంగా ఇల్లందు పట్టణంలో లేక్ పార్క్,అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నీ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అమ్మ అంటే నేనున్నాను అని ఎందరికో అభయ హస్తం ఇచ్చి మహిళలకు అనేక విధాలుగా తోడ్పాటును అందించారని ఆమె అన్నారు. ప్రజా నాయకురాలిగా ఆమె చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుంటారని, నేపధ్యంలో రేణుక చౌదరి మరెన్నో అత్యున్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్నీ ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, నరసమ్మ, అనిత, మాణిక్యమ్మ ,సీతా, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ నిర్వహణ





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) -** ఇల్లందు ఏరియాలోని కె.ఓ.సి.(కోయగూడెం) ఉపరితల గనిలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలోని ఉద్యోగులందరికీ సింగరేణి సంస్థ యొక్క ఉత్పత్తి మరియు ఉత్పాదకత సింగరేణిలో వాడుకలో ఉన్న మిషనరీ పనితీరు ఉత్పత్తి వ్యయం ఇల్లందు ఏరియా లో కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు కార్మికులకు సంస్థ అందించిన సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. అదేవిధంగా ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించడం పై మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ నందు తెలిపారు. యంత్రాల పని గంటలు పెంచాలని, సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అందించాలని, ఎటువంటి ప్రమాదాలు లేకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. తదుపరి ఉద్యోగుల నుండి ఈ కార్యక్రమానికి సంభందించిన సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జి.యం. రామస్వామి, కె.ఓసీ పి.ఓ.గోవింద రావు, ఏరియా ఇంజనీర్ ఆర్వీ నరసింహరాజు, ఏజియం ఐఈ డి గిరిధర్ రావు, డీజియం పర్సనల్ అజీర తుకారాం, సీనియర్ అకౌంట్ మురళి, గని మేనేజర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్,అధికారుల సంఘం నుండి బి నాగేశ్వర్ రావు, గుర్తింపు సంఘం నుండి కే వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్యసంఘం నుండి రామకృష్ణ, సంక్షేమ అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్యం, ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలి

## కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రాంతాల్లో అధికారులు పారిశుధ్యం పై దృష్టి సారించాలని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. ఈ మేరకు బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ సుజాతను కలిసి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శానిటేషన్ అధికారులు నిద్రమత్తు విడాలని, కొత్తగూడెం ప్రధాన రహదారిపై ఆవులు సంచరిస్తూ.. రోడ్లపై బైఠాయిస్తూ..వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ లోపం కారణంగా దుర్గంధం వెదజల్లుతున్నాయని, పారిశుద్ధ్య అధికారుల పట్టింపు లేదని చెప్పారు. సీజనల్ వ్యాధుల బారి నుంచి ప్రజలను కాపాడేందుకు పొగను, దోమల మందు పిచికారి చేయాలన్నారు. గతంలో నిధులు మంజూరై ప్రారంభమైన పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఇంజనీరింగ్ విభాగ అధికారులు పెండింగ్ పనుల పై దృష్టి పెట్టాలని, పెండింగ్ పనులను ఆయా కాంట్రాక్టర్లు పూర్తి చేయాలన్నారు. డివైడర్ మధ్యలో పెరిగిన కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని, శానిటేషన్ కార్మికులకు వెంటనే రైన్ కోట్లు అందించాలని, సంటేషన్ కార్మికులకు అందవలసిన సబ్బులు నూనెలను వెంటనే అందజేయాలన్నారు. కోతులు, కుక్కల వెంటనే పట్టించి వాటి బెడద నుంచి నగర ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# అఖిలపక్షం, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన





**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** పట్టణపరిధిలోని రింగ్ రోడ్ సెంటర్లో అఖిలపక్షం,సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మలను బుధవారం దగ్ధం చేసి నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి పేద ప్రజల హక్కులను హరిస్తూ, కార్మికులు రైతులు ఎన్నో ఉద్యమాలతో కష్టపడితే తెచ్చుకున్న 29 చట్టాలను తుంగలోకి తొక్కుతూ పేదవారి హక్కులను అరిస్తున్నారని విమర్శించారు. కార్మికుల రైతుల హక్కులకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 29 చట్టాలను నాలుగు కోడ్లుగా చేసి మోడీ ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తెచ్చిన ఈ నల్ల చట్టాలు ప్రజా వ్యతిరేకమని,ప్రజా హక్కులను కాలరాసేలా ఉన్నాయని వాళ్లు చేసిన చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున దశలవారీగా ఉద్యమాలు చేపడతామని అన్నారు. సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ మోడీ నియంతృత్వ పాలన ప్రజా వ్యతిరేకమని, వారికి ఇష్టం వచ్చిన విధంగా కార్మికులు కష్టపడి తెచ్చుకున్న చట్టాలను మారుస్తున్నారని. రైతుల హక్కులను కాలరాస్తున్నారని, ఆ నల్ల చట్టంలో వెనక్కి తీసుకోవాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి విజయకాంత్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికులు,కర్షకులు కష్టపడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రజా హక్కులను హరిస్తున్నారని. రానున్న కాలంలో వామ పక్షాలన్నీ ఏకమై మోడీ ప్రభుత్వాన్ని తరిమికొట్టేలా, రాజ్యాధికారాన్ని సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, సిపిఐ (ఎంఎల్) నాయకులు ,కార్మిక సంఘాల నాయకులు, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "జాతీయస్థాయి" మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలో శంకర్రావు "హవా"

## 4 బంగారు పతకాలు సాధించిన శంకర్ రావు

## అభినందించిన భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** కేరళ రాష్ట్రంలో ఈనెల 2 నుండి 7 వరకు నిర్వహించిన జాతీయస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించిన, తన హవాను కొనసాగించి, పతకాలు సాధించిన, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 73 సంవత్సరాల వయసులో హార్ట్ బైపాస్ సర్జరీ సైతం లెక్కచేయకుండా ఆరు నెలల అనతి కాలములోనే జిల్లా, రాష్ట్ర స్థాయిలను అధిగమించి, జాతీయ స్థాయిలో నాలుగు బంగారు పతకాలను గెలుచుకొని చరిత్ర సృష్టించిన ఘనత భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్ రావు అని తెలిపి పవర్ లిఫ్టింగ్ ఇండియా చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టించారని తెలిపారు. అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు జీవితాన్ని నిర్వచించలేవని, బలానికి వయసు అడ్డు కాదని, సంకల్పం అడ్డంకులను మైలురాళ్లుగా మారుస్తుందని తెలిపారు. ఈ విజయం వృద్ధాప్యానికి పరిమితం కాకుండా కొత్త అవకాశాలుగా చూడాలని సందేశాన్ని అన్ని వయసుల వారికి అందిస్తుందని తెలిపారు.

# ఓపెన్ డిగ్రీ అడ్మిషన్స్ తేదీ పొడిగింపు



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం 137 డిగ్రీ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ థర్డ్ ఇయర్ లో చేరేందుకు ప్రవేశాలు జరుగుచున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బి నాగేశ్వరరావు బిఏ, బీకాం, బీఎస్సీలో చేరుటకు ఈనెల 20వతేదీ వరకు పొడిగించినట్టు తెలియజేశారు. విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్మీడియట్ జనరల్ ఒకేషనల్ ఐటిఐ పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. అంతేకాకుండా ఆదివాసి వారికి అడ్మిషన్ ఫీజు రూ 500లు అని, ట్రాన్స్ జెండర్స్ ఉచిత విద్య అని తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో గల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు. ఇళ్ల కోసం, రేషన్ కార్డుల కోసం గత పది సంవత్సరాల నిరీక్షణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చిందని, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నందుకు నిరుపేదల కడుపు నిండుతుందన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని పార్టీలకు అతీతంగా మంజూరు అవుతాయని, మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. నాలుగు దఫాలుగా ఖాతాలో డబ్బులు జమ అవుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాస రావు , మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ , ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు ,మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గోచికొండ సత్యనారాయణ అధ్వరంలో ఘనంగా ఐఎన్టీయూసీ జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు





ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలను ఇల్లందు ఏరియాలోని జేకే సివిల్ డిపార్ట్మెంటులో ఐఎన్టీయూసీ యూనియన్ అనుబంధ సంస్థ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇల్లందు ఏరియా ఇంచార్జీ గోచికొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జనక్ ప్రసాద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ జనక్ ప్రసాద్ 73వ పుట్టినరోజును కాంట్రాక్ట్ ఔట్ సోర్స్, సివిక్ తదితర డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న సుమారు వందమంది కార్మికుల మధ్యలో వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయనకు భగవంతుడు కార్మికులకు మరింత సేవ చేసేందుకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. జనక్ ప్రసాద్ నిరంతరము కార్మికుల సమస్యలను వారి సమస్యలుగా భావించే మహానేత అని, కార్మికుల హక్కుల కోసమే కాకుండా రావలసిన హక్కులకోసం పోరాడే నిస్వార్థ నాయకుడని కొనియాడారు. వారు రాబోవుకాలంలో అత్యున్నత పదవులు చేపట్టాలని, ఎమ్మెల్యేగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, కార్మికులు పెరుగు వెంకటేశ్వర్లు, సాంబ, చారి, విజయ్, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ పట్టణం బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ యాత్ర (ప్రతి ఇంటిపై జాతీయ జండా) బుధవారం నిర్వహించారు. భారత్ మాతా కీ జై, వందేమాతరం, జై హో భారత సైన్యం అంటూ నినదిస్తూ తిరంగా యాత్ర నటరాజ్ సెంటర్ నుంచి ప్రారంభ మై అంబేద్కర్ సెంటర్ గుండా దమ్మపేట సెంటర్ వరకు కొనసాగింది. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలోని పర్యాటకులపై దాడి చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను భారత సైన్యం అక్రమిత కాశ్మీర్లో గల ఉగ్ర స్థావరాలను వారికి మద్దతు తెలుపుతున్న పాకిస్తాన్లోని సైనిక స్థావరాలను ధ్వంసం చేసిన మన సైన్య వీర పరాక్రమాలను ప్రపంచానికి చాటిందని ఈ విజయాలు ప్రజలకు తెలియ జేస్తూ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆగస్టు 15న నగరంలోని ప్రతి ఇంటిపై, ప్రభుత్వ కార్యాలయా పై జాతీయ జెండా ఎగుర వేసి మన స్వాభిమానం చాటుకోవాలని స్వాతంత్ర ఫలాలు,సైన్యం శౌర్య గాథలు ప్రజలు గుర్తు చేసుకోవాలని , కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, బిజెపి జిల్లా నాయకులు, పట్టణ, మండల నాయకులు, పాల్వంచ పుర ప్రముఖులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

## రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్) - ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండకట్టాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ తోపాటు సిపిఐ , సిపిఎం, సిపిఐ ఎంఎల్ , ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి, ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ల దిష్టిబొమ్మను తగలబెట్టారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో దిష్టిబొమ్మల దహనం అనంతరం కొత్వాల మాట్లాడుతూ దేశంలోని రైతాంగం, కార్మిక రంగాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులకు కేంద్రం గురిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసిన 42% బీసీ ల రిజర్వేషన్ బిల్లును ఆమోదం కాకుండా కేంద్రం అడ్డుపడుతుందన్నారు. గత ఎన్నికల్లో అధికారం చేపట్టడం కోసం బీజేపీ అనేక అడ్డదారులు తొక్కి, ఈవిఎం ల టాంపరింగ్ ను ప్రోత్సహించిందని, ఈ వ్యవహారాన్ని బట్టబయలు చేసిన కాంగ్రెస్, మిత్రపక్షాల ఎంపీ లను అక్రమంగా అరెస్టులకు గురిచేస్తున్నదన్నారు. దేశంలోని ప్రజాస్వామ్య వాదులందరూ మోడీ ప్రభుత్వం గద్దెదిగే వరకూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఎల్డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, సిపిఐ నాయకులు అడుసుమిల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, సిపిఎం నాయకులు దొడ్డా రవి, సత్య, కొండబోయిన వెంకన్న, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు గౌని నాగేశ్వరరావు, కే వెంకటేశ్వర్లు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు కట్లూరి కిషోర్, రాయబారపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, కాల్వ భాస్కరరావు, కాపర్తి వెంకటాచారి, గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, వాసుమల్ల సుందర్ రావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, డిష్ నాగేశ్వరరావు, షేక్ చాంద్ పాషా, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, శ్రీలతా రెడ్డి, గంధం నర్సింహారావు, బొశెట్టి సాంబయ్య, ఓలపల్లి రాంబాబు, కటుకూరి శేఖర్, పాకలపాటి రోశయ్య చౌదరి, జి వి రత్నం, అశోక్, యమ్మన మల్లిఖార్జున్, పారిపట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వైటిసిలో డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఐటీడీఏ పీవో






భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- యువకులు మద్యం త్రాగి వాహనాలు నడపరాదని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్ అన్నారు. బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలోని వైటిసిలో డ్రైవింగ్ శిక్షణ తీసుకుంటున్న యువకుల శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. వరుణ్ మోటర్, మారుతి, సుజుకి,డ్రైవింగ్ స్కూల్ వారి సౌజన్యంతో వై టి సి లో కల్పించిన డ్రైవింగ్ శిక్షణ కేంద్రంలో ఉన్న యువకులు డ్రైవింగ్లో మెలకువలు నేర్చుకోవాలని డ్రైవింగ్ చేయడంలో అనుభవాన్ని పెంచుకొని ప్రైవేటు సంస్థల లో ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆయన సూచించారు. డ్రైవింగ్ నేర్చుకున్న యువకులు తమ జీవనోపాధికై తమ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. శిక్షణ అనంతరం డ్రైవింగ్ లైసెన్సులు అందజేయడం జరుగుతుందని యువకులకు సూచించారు. శిక్షణ తీసుకుంటున్న యువకులు తమ వ్యక్తిగత జాగ్రత్తలతో పాటు ప్రయాణకుల జాగ్రత్తలు కూడా పాటించాలని, ముఖ్యంగా డ్రైవింగ్ చేసేటప్పుడు సిగ్నల్ సింబల్స్, క్రాసింగ్, చాలా స్పీడ్గా డ్రైవింగ్ చేయడం వంటివి చేయకూడదని, 18 రోజులు పాటు అందించే శిక్షణలో డ్రైవింగ్ లో అనుభవాన్ని పెంచుకోవాలని,ఈ శిక్షణ పూర్తయిన తర్వాత ప్రత్యేకంగా ఒక టెస్టు పరీక్ష నిర్వహిస్తామని, ఈ టెస్ట్ పరీక్షలో పాస్ అయిన వారికి మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ లు అందించడం జరుగుతుందని, ఆ తర్వాత హెవీ లైసెన్స్ సంబంధించిన శిక్షణ కూడా అందించి, జెన్కో, ఐటిసి, నవభారత్ వంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందడానికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. వైటిసిలో శిక్షణ తీసుకున్నా యువకులు మీ గ్రామాలలోని నిరుద్యోగ యువకులకు ఈ సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, మారుతి సుజుకి డ్రైవింగ్ స్కూల్ శిక్షకురాలు మల్లేశ్వరి, సిబ్బంది సమ్మయ్య, వినీత యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ వీరజవాన్ అనిల్ కుమార్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) - కారేపల్లి మండలం సూర్యతండా గ్రామానికి చెందిన ఆర్మీ వీరజవాన్ బానోత్ అనిల్ కుమార్ విధి నిర్వహణలో భాగంగా జరిగిన రోడ్డుప్రమాదంలో మృతి చెందారు. బుధవారం కారేపల్లి పోలీస్ స్టేషన్ లో వారి పార్థివదేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు.

# ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయి.,

- సత్తుపల్లి, ఖమ్మంలో దొంగతనాలతో జనం భయపడుతున్నారు.
- మంత్రులు నివాసం ఉండే ఏరియాలోనే దొంగలు మారణాయుధాలతో తిరుగుతున్నారు.
- ఖమ్మం జిల్లాలో ప్రజలు భయంతో జీవిస్తున్నారు, - అసాంఘిక కార్యకలాపాలకు ఈ జిల్లా అడ్డాగా మారింది.
- ఖమ్మం జిల్లా లో గంజాయి పై తక్షణ ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉంది
- గంజాయి అమ్మకాలు, వాడకం విపరీతంగా పెరిగింది. గంజా మత్తులు దాడులు, ప్రతిదాడులు చేసుకుంటున్నారు.
- జిల్లా పోలీసు వ్యవస్థను కేవలం ముగ్గురు మంత్రుల ప్రోటోకాల్ డ్యూటీలకు మాత్రమే పరిమితమైంది.
- నాకాబంధీ లేదు. కార్డెన్ సెర్చ్ నిర్వహించడం లేదు. సీసీ కెమెరాలు పని చేయడం లేదు.
- ఒక్కొక్క పోలీసు స్టేషన్ నుంచి ముప్పై నలభై లక్షలు మంత్రుల పర్యటనలకు డీజిల్ ఖర్చు అవుతోందని పోలీసులు వాపోతున్నారు.
- పోలీసులు, జిల్లా అధికారులు మంత్రుల సేవలో ఉండి కుటుంబాలకు కూడా దూరం అవుతున్నారు.
- మంత్రుల మాదిరిగానే, భార్య పిల్లలతో, కుటుంబంతో ప్రశాంతంగా గడిపే పరిస్థితి జిల్లా అధికారుల కు కూడా కల్పించడం
- ఉద్యోగస్థులను హీనంగా చూస్తున్నారు. , -తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ







ఖమ్మం (సూర్య బ్యూరో):
నేడు తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎమ్మెల్సీ %ఌ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ, "ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించారు. మంత్రుల కు అభివృద్ధి చేతగాదని, అభివృద్ధి అనే మాట పక్కన పెడితే ప్రత్యేకించి ఈ ఖమ్మం జిల్లాలో గతంలో ఎప్పుడు లేని విధంగా శాంతి భద్రతలు ప్రమాదంలో పడి, ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు, మానాలకు భంగం కలిగే రోజులు వచ్చాయని మండిపడ్డారు. ఉద్యమాల ఖిల్లా అని చెప్పుకు న్నటువంటి ఖమ్మం జిల్లాలో ఈ రోజు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. జిల్లా ముగ్గురు మంత్రులు కూడా సిగ్గుతోనే తలవంచుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని, ప్రజలు భయంతో జీవిస్తున్నారు. ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. భార్య భర్త స్వేచ్ఛగా షాపింగ్ కి వెళ్లే పరిస్థితి లేదు, ఏ దొంగ వచ్చి మెడలో మంగళసూత్రాలు లాక్కెల్తారో అని భయం తో బిక్కుబిక్కుమంటూ ఉన్న దారుణమైన పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ మంత్రులుండి ఏం లాభం, ముగ్గురు మంత్రులున్న జిల్లాలో ఇంత దారుణమైన పరిస్థితులంటే ఎలా..? అంటూ ప్రశ్నించారు. మొన్న సత్తుపల్లిలో సింగరేణి ఎంప్లాయిస్ క్వార్టర్స్ లో దోపిడీ, నిన్న ఖమ్మం బొమ్మరిల్లు అపార్ట్మెంట్స్ లో కూడా వారి జీవితాంతం సంపాదించుకున్నటువంటి ఆ సంపాదనని దొంగలు దోచుకుపోయారని గుర్తు చేశారు. గోపాలపురంలో గంజాయి ఆగడాలు, దాడుల పట్ల తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏకంగా మంత్రులు నివాసం ఉంటున్న కాలనీల్లోనే దొంగలు మారణాయుధాలు పట్టుకొని తిరుగుతున్న సీసీ ఫుటేజ్ వైరల్ గా మారిందని, ప్రజలంతా దొంగల స్వైర విహారాన్ని సెల్‌ఫోన్లలో వీక్షిస్తున్నారని తెలిపారు.
దొంగతనాలే కాదు, ఈ జిల్లాలో గంజాయి వ్యాపారం అనేది మూడు పువ్వులు,ఆరుకాయలుగా వెలసిల్లుతోందని, ఖమ్మం గోపాలపురం రోడ్లమీద గంజాయి తీసుకున్న పోకిరి వెధవలు కత్తులు పట్టుకొని స్వైర విహారం చేస్తున్నారని మీడియా దృష్టికి తీసుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో ఉన్న హోటల్స్ లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిపోయి - పేకాట, గంజాయి, మందు కేంద్రాలుగా మారాయని తెలిపారు. ఇన్నీ బార్లు, వైన్సు, రెస్టారెంట్లు ఉండగా హోటళ్లలతో తాగాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థను పూర్తిగా మంత్రుల ప్రోటోకాల్ డ్యూటీలకే వాడుతూ, వారిని వారి ఉద్యోగ భాధ్యతలు నిర్వర్తించడానికి సమయం లేని పరిస్థితి తీసుకొచ్చారని తాతా మధుసూదన్ ఘాటుగా స్పందించారు. మంత్రులు అత్యంత దారుణమైన భాషను ఉపయోగిస్తున్నారని ఉద్యోగులు వారి ఆవేదన వెళ్లగక్కుతున్నారని, కొందరు ఉద్యోగులు, పోలీసు అధికారులు తమకు మొరపెట్టుకున్నారని తాతా మధుసూదన్ తెలిపారు. మీ హంగు ఆర్భాటాలకు ఉద్యోగస్తులని బలి చేయొద్దని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు కూడా ఈరోజు మాట్లాడలేని పరిస్థితులలో ఉన్నారని, ఉద్యోగుల పట్ల పాశవికంగా వ్యవహరించవద్దని మంత్రులకు హితవు పిలికారు.

**కార్డన్ సెర్చ్ లు మర్చిపోయారు.**

ఈ జిల్లా ప్రజల యొక్క హక్కుల్ని , స్వేచ్ఛని కాపాడటం కోసం మిమ్మల్ని ఎన్నుకున్నారు, ఈ జిల్లాలో శాంతి,భద్రతలను పరిరక్షించాలని ప్రజలకు ఒక భరోసా ఇవ్వాలని తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లు కూడా ఇవ్వాళ సెటిల్మెంట్లకు అడ్డాగా మారిపో యన్నారు. రియల్ ఎస్టేట్ పంచాయితీలు, సెటిల్మెంట్లలో కూడా కొంతమంది పోలీసు అధికారులు కూడా తలదూరుస్తున్నారు. ప్రజలు తిరగబడక ముందే వారిపై చర్య తీసుకోవాలని కోరారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన వాళ్లు కూడా దోపిడిలలో పాత్ర పోషిస్తున్నారు. కాబట్టి వీటి మీద తక్షణం చర్య తీసుకోవాలి. జిల్లా అధికారులు కచ్చితంగా దీని మీద స్పందించాలి ఈ జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలి" అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, కార్పొరేటర్ %ఌ% బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, ఉద్యమకారులు %ఌ% నాయకులు బొమ్మెర రామ్మూర్తి, ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, నాయకులు బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, చీకటి రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు..

## విజబుల్ పోలిసింగ్‌తో నేరాల నియంత్రణ...

# క్షేత్రస్థాయిలో రాత్రి గస్తీపై దృష్టి



-రైల్వే స్టేషన్, బస్టాండ్ లో విస్తృత తనిఖీలతో చట్ట వ్యతిరే కార్యాకాలాపాల కట్టడి
-నేర నియత్రణలో భాగంగా హెూటల్స్, లాడ్జీలలో సోదాలు, అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరణ
-గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలు...
-సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని విజ్ఞప్తి, -పోలీస్ కమిషనర్ సునీల్ దత్..





ఖమ్మం (సూర్య బ్యూరో):
నేరాల నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీస్ యంత్రాంగం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు, దొంగతనాలు నియంత్రణలో వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో గత వారం రోజులుగా పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహి స్తున్నారు. పోలీస్ గస్తీ పెంచి,




పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తు న్నారు. సుమారు 50 హోటళ్ళు, లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు. గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కట్టడిలో పురోగతి సాధించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా,పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు. సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని,వ్యాపారస్తులు ఖచ్చితంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.







# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు,-అత్యవసర సమయాల్లో డయల్ 100,-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలోప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దనిపోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రధానంగా వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాం తాలలో ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు .పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటిం చాలన్నారు. ముఖ్యంగా చేపల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని పెర్కొన్నారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం అందిచాలని సూచించారు.



ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలి యజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్ట లపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకు ండా వాహ నాల రాకపో కలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించా మని తెలిపారు. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ దష్ట్యా అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు.

# ధర్నాను విజయవంతం చేయండి

**- కార్మిక సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ పిలుపు.**

**- బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నా సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టియుసి యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సింగరేణి పరిరక్షణకై దశల వారి ఆందోళనలో భాగంగా గురువారం కొత్తగూడెం జి.ఎం కార్యాలయం ముందు జరిగే ధర్నాలో సింగరేణి



కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని సమస్యల పరిష్కారానికి పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు ( ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి ) , సెంట్రల్ కమిటీ నాయకులు , బ్రాంచ్ కమిటీ నాయకులు , ఫిట్ కమిటీ నాయకులు , ఇతర ముఖ్య కమిటీ నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరంగా ర్యాలీ

**- 160 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిన.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

జాతీయ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన తిరంగా ర్యాలీలో సత్తుపల్లి పట్టణంలో వివిధ కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు ,విద్యార్థిని విద్యార్థులు వేలాదిగా పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆపరేషన్ సింధూర్ విజయంతమైన సందర్భంగా మరియు విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తిని జాగృతం చేయడం కోసం, స్వాతంత్ర్య వీరుల బలిదానాలను వివరించటం కోసం జాతీయవాదులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు. దానిలో భాగంగా సత్తుపల్లి పట్టణంలో వేలాదిమంది విద్యార్థిని ,విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని, 160 అడుగుల పొడవున్న జాతీయ జెండాను ప్రదర్శిస్తూ కనుల విందుగా అత్యంత ఉత్సాహంతో దేశభక్తి నిండిన హృదయాలతో, భారత్ మాతకు జై ! జై జవాన్ జై కిసాన్!! మాతరం మాతరం వందేమాతరం !!! అనే నినాదాలతో పులకిస్తూ అత్యంత క్రమశిక్షణతో ర్యాలీ నిర్వహించడం




జరిగింది. ఈ ర్యాలీ విజయవంతం చేసిన కళాశాల యాజమాన్యాలకు, అధ్యాపకులకు, పోలీసు శాఖ వారికి, మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వాదులు నంబూరు రామలింగేశ్వర రావు నాయుడు రాఘవరావు , సుదర్శన్ మిశ్రా,పడిగేల మధుసూదన్ రావు భాస్కర్ల వీరంరాజు,మట్టా ప్రసాద్,బానోత్ విజయ్,సాలి శివకృష్ణ పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగ స్వామి,శివ యాదవ్,లక్ష్మీనారాయణ, ఆచంట సుబ్రహ్మణ్యం,శివ సాయి యాదవ్,ప్రభాకర్ రెడ్డి,పరస రాంబాబు, దొడ్డపనేని కృష్ణయ్య,పాల సురేందర్ రెడ్డి,చల్లా అప్పి రెడ్డి,కార్తీక్ యాదవ్ చీకటి వసంతరావు తెనాలి అశోక్,మగసాని ప్రసాద్ షేక్ సుభాని,మెరుగు శేషగిరి రావు శ్రీనాథ్,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు పరిసర ప్రాంతాలను పరిశీలించిన పోలీస్, మునిసిపల్ కమిషనర్లు

**సూర్య ప్రతినిధి, ఖమ్మం**

ఖమ్మం సమీప వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో,నగరంలో వరద ముప్పు పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు సీపీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్ తో కలిసి కాలగొడ్డు ప్రకాష్ నగర్ ప్రాంతాల్లోని మున్నేరు నది తీర ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ అభిషేక అగస్త్య బుధవారం సాయంత్రం సందర్శించారు.ఈ సందర్భంగా, మున్నేరు ప్రవాహం పెరుగుతున్న పరిస్థితిని గమనించి, ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని



సంబంధిత విభాగాల అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ముఖ్యంగా, మున్నేరు పరివాహ ప్రాంతాల వద్ద ఎల్లప్పుడూ వార్డ్ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది డ్యూటీలో ఉండేలా ఏర్పాట్లు చేయాలని, డ్యూటీ సిబ్బందికి రైన్ కోట్లు, మైకులు, టార్చ్ లైట్లు వంటి అవసరమైన పరికరాలను అందించాలని ఆదేశించారు.అదేవిధంగా, 24/7 కంట్రోల్ రూమ్ను పూర్తిగా అందుబాటులో ఉంచి, వరద పరిస్థితులపై నిరంతర మానిటరింగ్ జరగాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షించడమే ప్రధాన కర్తవ్యమని, ఎలాంటి అప్రమత్తత లోపం జరగకూడదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :**



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30, 32 డివిజన్లకు చెందిన చల్ల రాములుకు రూ. 26500, పొన్నెకంటి గోపీనాథ్కు రూ.2600 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. వీటిని అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం 31 వ డివిజన్లో అందజేశారు. బాధితులు అనారోగ్య ఖర్చుల నిమిత్తం సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా లభించాయి. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెన్నం భాస్కర్ , పొన్నెకంటి రామకృష్ణ , ఏఐటీయూసీ నాయకులు ఆరంపుల సతీష్ ,టేకుమట్ల శ్రీను, వేర్పుల బ్రహ్మం, మేళ్లచెరువు గురవయ్య ,బద్దల మల్లయ్య, ఏర్పుల బాలు, నారపాటి వెంకటేశ్వర్లు, ఏర్పుల చిన్న, ఏపూరి పెద్ద గోపి ,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి గణపరపు ఉపేందర్, యువజన సంఘం సభ్యులు మామిడాల కిరణ్, పొన్నెకంటి రమేష్, మేళ్లచెరువు సాయి ,ఏర్పుల సాయి, జిల్లా మధు, టేకుమట్ల సిద్దు, నారపాటి ఇషాంత్ , అట్టూరి వినయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## రేణుక చౌదరి పుట్టినరోజు వేడుకలు

**- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి పుట్టిన రోజు వేడుకలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.

డాక్టర్ మట్టా దంపతులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బర్తడే కేక్ ను కట్ చేసి రేణుకా చౌదరి కి ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్,సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, దొడ్డ శ్రీను,చల్లగుల్ల కృష్ణ రావు, కమల్ పాషా,పింగుల శామ్యూల్, ఐ శ్రీను, జెల్లి జగన్మోహన్ రావు,సుబ్బారెడ్డి, గొర్ల సంజీవ రెడ్డి, మానుకోట ప్రసాద్ నరేంద్ర రెడ్డి, టోపీ శ్రీను,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి పెద్ద పీట వేస్తున్న మంత్రి తుమ్మల

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



ఖమ్మం నియోజకవర్గం లోని పేద ప్రజల వైద్యం పట్ల గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ వహిస్తు న్నారు. ఎక్కడా లేని విధంగా ఖమ్మం నియోజకవర్గంలో ముఖ్య మంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్. చెక్కులను పెద్ద సంఖ్య లో మంజూరు చేస్తూ పేదల పక్షపాతిగా నిలుస్తున్నారు తుమ్మల ఈ రోజు ఖమ్మం నగరం లోని 42వా డివిజన్ నిజాంపేట్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం స్థానిక కార్పొరేటర్ శ్రీమతి పాకలపాటి విజయనిర్మల శేషగిరి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఆయా చెక్కులను వారికి అందజేయడం జరిగింది. ఈ డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా,కుమ్మరి నరేష్, షౌకత్,నసీమా,పర్వీన్, విజయలక్ష్మి, అమల,మౌనిక,భూమిక, తదితరులు పాల్గొన్నారు.....



# అడవులను సంరక్షించుకుంటూనే అభివృద్ధి పనులు చేపట్టాలి...

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

-నెల రోజులలో డొంక రోడ్లు పూర్తి స్థాయిలో మంజూరు

-గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

-పోడు భూములలో గిరిజన రైతులు ఆయిల్ పామ్ పంట పండించాలి

-రఘునాధపాలెం మండలం దొనబండ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



అడవులను సంరక్షించుకుంటూనే ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి అవస రమైన మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు రఘునాధపాలెం మండలం దొనబండ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టితో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక సమావేశం నిర్వహించాలని అధికా రులకు సూచించారు. ప్రజలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కరిస్తామని అన్నారు. గ్రామంలో అవసరమైన డొంక రోడ్లను నెల రోజుల్లో మం జూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సొంత జాగా ఉండి గుడిసెల్లో, వర్షాలకు కురుస్తున్న ఇండ్లలో ఉంటున్న నిరుపేదలకు, తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం నడుచుకోవాలని అన్నారు. కొత్తగా అడవుల ఆక్రమణకు ఎవరు పాల్పడటానికి వీలు లేదని అన్నారు. గిరిజన రైతులు పోడు భూములలో ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. రఘునాధపాలెం మండలంలో మంచి విద్య అందించే ప్రముఖ విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధికారులు మానవీయ కోణంలో ఆలోచిస్తూ పేదల జీవితాల కోసం పని చేయాలని అన్నారు. 3 నెలల కాలంలో 30 కోట్లతో రోడ్లు నిర్మించామని అన్నారు. అడవుల నరికి వెతకు తాను వ్యతిరేకమని, అడవి ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. అడవుల నరికివేత వల్ల గ్రామాలలో కోతుల సమస్య పెరిగి పోయిందని అన్నారు. భూమి మీద అందరం బ్రతకాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందిం చిన పొలాలలో ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. బుగ్గ వాగు నుంచి కూడా మండలంలో 30 చెరువులు నింపేలా చర్యలు చేపడతామని అన్నారు. ఆయిల్ పామ్ పంటతో అంతర్ పంటలను వేసుకొని ఆదాయం సంపాదించుకోవచ్చని అన్నారు. పేద ప్రజలకు రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2 కోట్ల రూపాయలతో దొనబండ నుంచి గణేశ్వరం వరకు రోడ్డు నిర్మాణం చేయడం వల్ల ఖమ్మం నగరం మరింత దగ్గర అవుతుందని అన్నారు. అటవీ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో



రోడ్డు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. 3 నెలల కాలంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఉన్న భూ సమస్యలను ఐటిడీఏ, రెవెన్యూ, అటవీ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, ఖమ్మం ఆర్డిఓ నరసింహా రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.....

-అనుదీప్ దురిశెట్టి, -ఆకస్మిక వరదల సమయంలో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం

-అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

-తిరుమలాయపాలెం మండలంలోని రాకాసి తండా వద్ద ఆకేరు నది వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఆజ్మీరతండా శివారు, రాకాసితండా సమీపంలోని ఆకేరు నది పై నిర్మించిన అక్విడెక్ట్ బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భారీ వర్షాలకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా లోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ జిల్లాలు వరంగల్, మహబూబాబాద్ లోని అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ స్పష్టంగా తెలిపారు. వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐఈఈ తో యస్.బి.ఐ.టి. అవగాహన ఒప్పందం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




ప్రముఖ ఎలక్ట్రికల్ సంస్థ హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (హెచ్ఐఈఈ) తో ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ మరియు ఈ.సి.ఈ. విభాగాలు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సాఫ్ట్వేర్ రంగానికి భిన్నంగా ఎల్లప్పుడూ స్థిరంగా నిలిచే విభాగం ఎలక్ట్రికల్ అని, ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగా సంస్థలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని కృష్ణ అభిప్రాయ పడ్డారు.



హెచ్ఐఈఈ కంపెనీ నైపుణ్యాభివృద్ధిలో భాగంగా యస్.బి.ఐ.టి. ద్వితీయ, తృతీయ మరియు చివరి సంవత్సర ఈఈఈ మరియు ఈ.సి.ఈ. విద్యార్థులకు ప్రాక్టికల్ ఆధారిత సదస్సులు, పరిశ్రమల సందర్శన, ప్లేస్మెంట్స్, రియల్ టైమ్ ప్రాజెక్టు, ఎలక్ట్రికల్ ఎంఎస్సి సంస్థలలో ఉద్యోగాలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఎలక్ట్రికల్ విభాగంలోని విద్యార్థులను తీర్చిదిద్దటంలో దశాబ్దం పైగా అనుభవం కలిగిన హెచ్ఐఈఈ కంపెనీ తో తమ కళాశాల ఒప్పదం కుదుర్చుకోవడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. తద్వారా తమ విద్యార్థులకు వారి కోర్ విభాగంలో మరిన్ని అవకాశాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేసారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ఎన్.టి.పి.సి., బి.హెచ్.ఈ.ఎల్., ట్రాన్స్కో మరియు జెన్కో వంటి ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగాలు పొందగలరని ఈఈఈ విభాగపు అధిపతి డా. టి. చరణ్ సింగ్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కుదుర్చుకున్న ఒప్పందం 3 సంవత్సరాలపాటు అమలులో ఉంటుందని ఈ.సి.ఈ విభాగపు అధిపతి డా. కె. అమిత్భందాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐఈఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కె. మదన్మోహన్ కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు పాల్గొన్నారు.

# భారతీయుల ఆత్మభిమానాన్ని ట్రంప్ వద్ద తాకట్టు పెడుతున్న ప్రధాని మోడీ

## -వామపక్ష,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ట్రంప్ దిష్టి బొమ్మ దగ్ధం, -కేంద్రం ప్రభుత్వ తీరును ఎండగట్టిన వామపక్ష నాయకులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

140 కోట్ల మంది దేశ ప్రజల ఆత్మాభిమానాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వద్ద తాకట్టు పెడుతూ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా వామపక్ష పార్టీల నాయకులు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రం కొమరం భీమ్ సెంటర్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసారు. వామపక్ష పార్టీల ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు, వనరులు, అడవులు, సహజ సంపదలను, దేశ విదేశ కార్పొరేట్ సంస్థలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ సంస్థల గుప్పిట్లో బంధించేందుకు రైతు వ్యతిరేక చట్టాలను,కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ అగ్రరాజ్యం అధ్యక్షుడితో స్నేహాన్ని సాగిస్తూ ట్రంప్ వద్ద దేశ ప్రజల ఆత్మాభిమానాన్ని తాకట్టు పెడుతున్నారని అన్నారు. 2020-21 కాలంలో రైతు వ్యతిరేక చట్టాలను మోడీ అమలు చెయ్యాలని చూసారని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ ఏడాదిన్నర పాటు దేశ రైతు సంఘాలన్నీ ఏకమై ప్రధాని మోడీకి వ్యతిరేకంగా తమ నిరసన గళాన్ని వినిపించారని, రైతుల ఆగ్రహాన్ని చవిచూసిన మోడీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని గుర్తు చేసారు. నాడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తామన్న మోడీ ఆ హామీని నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలకు కల్పించాలని డిమాండ్ చేసారు. 2020లో 29 కార్మికుల చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, 4 లేబర్ కోడ్లతో 50 కోట్ల భారతదేశ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నామని, నిరసన తెలుపుతున్నా కేంద్ర ప్రభుత్వం,ప్రధాని మోడీ మొద్దు నిద్ర వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేసారు. భారతదేశ ఉత్పత్తులపై అగ్రరాజ్యం పలు రకాల అధిక పన్నులు విధిసు న్నా..మోడీ వాటిని వ్యతిరేకించడం లేదని, దేశ సంపదను ట్రంప్ కు దోచిపెట్టె విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దేశ ప్రజలు తీవ్రంగా తిప్పి కొట్టాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలొ సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా మండల కార్యదర్శి భానోత్ ధర్మ,న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజీ రమేష్, వామపక్ష నాయకులు ఎల్లంకి మధు,యాస రోశయ్య, గార్లపాటి వెంకటి, రాయల సిద్దు, ఎస్కే చాంద్ పాషా, గార్లపాటి వీరభద్రం, బోడ అభిమిత్ర, అనుమల అశోక్, పత్తిపాటి మహేష్, చెరుకుమల్ల రాజేశ్వరరావు, పసుపులేటి పవన్, బొల్లి లక్ష్మయ్య, పాల్గొన్నారు.

# జ్యువెలరీ షాపుల్లో భద్రతా ఏర్పాట్లు చేసుకోండి

## - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న జ్యువెలరీ షాప్ యజమానులు తమ దుకాణాలు, పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. కొత్త గూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన జిల్లాలో ఉన్న జ్యువెలరీ వ్యాపారస్తుల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బంగారు నగల దుకాణాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే దొంగతనాలను నివారి ంచవచ్చునన్నారు. దొంగసొత్తును కొనుగోలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని వ్యాపారస్తులకు సూచి ంచారు. తమ దుకాణాల్లో పనిచేసే సిబ్బంది వివరాలు పూర్తిగా సేకరిం చుకోవాలని, రాత్రి వేళల్లో సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసి గస్తీ పెంచాలన్నారు. అధిక మొత్తంలో బంగారు ఆభరణాలను ఉంచేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన పలు దొంగతనాల కేసులు సీసీటీవీ ఫుటేజ్, ఆధునిక సాంకేతికత ఆధారంగా చేధించామని స్పష్టం చేశారు. దొంగతనాలను అరికట్టడంలో పోలీసులకు వ్యాపా రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీసీఎస్ సీఐ రమాకాంత్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, త్రీటౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణయ్య మూర్తి పట్ల ఆర్ జె సి సంతాపం

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం నగరం కొత్తగూడెం (అల్లీపురం) వాస్తవ్యులు మున్నూరుకాపు సంఘం నాయకులు బొమ్మిశెట్టి శ్రీనివాస్ తండ్రి చిన్న కృష్ణయ్య మరణవార్త తెలుసుకొని మున్నూరుకాపు సంఘం ప్రముఖులు ఆర్ జె సి కృష్ణ ,నరసింహ రావు , కోనేటి నారాయణ తదితరులు కొత్తగూడెం లో ని వారి స్వగృహం న కు బుధవారం వెల్లి పార్థివ దేహానికి పూలు చల్లి ఘనమైన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు



# వైరాలో ఘనంగా రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి జన్మదిన వేడుకలు



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

వైరాలో కేంద్ర మాజీ మంత్రి వర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌ దరి జన్మదిన వేడుకలను పుర స్కరించుకొని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు. ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జన్మదిన కేక్ ను కట్ల రంగారావు తో రాష్ట్ర మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా. రాజశేఖర్, వైరా మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం.వెంకట నర్సిరెడ్డి కలిసి కేక్ ను కట్ చేశారు. అనంతరం వైరా మండలం గొల్లపూడి గ్రామం వృద్ధాశ్రమం నందు వృద్ధులకు, అనాథ పిల్లలకు అన్నదానం నిర్వహించడం జరిగింది. అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శికట్లరంగారావు మాట్లాడుతూ శ్రీమతి రేణుకచౌదరి కార్పొరేటర్ స్థాయినుంచి,జాతీయస్థాయిలో కేంద్రమంత్రి వర్యులుగా ఎన్నోపదవులుఅలంకరించి ఖమ్మం జిల్లా ఆడబిడ్డగా జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో మరిన్ని ఉన్నత పదవులు అదిరో హించాలని భద్రాచల సీతారాముల వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిడికి రత్నం,సయ్యద్ అన్వర్, రేచర్ల నాగేశ్వరరావు, మిట్టపల్లి నాగి, రేచర్ల రాముడు, ధర్నా రాజశేఖర్, గుతత్తికొండ. వీరబాబు, రాచబంటి.రామకృష్ణ, తేజావత్ రామకృష్ణ, కట్ల సంతోష్, కట్ల నాగరాజు, ఎస్కే మోషిన్, రేచర్ల సత్యం, జాలాద్రి రామకృష్ణ, రేచర్ల పుల్లయ్య, యమల భాస్కర్, దేవిశెట్టి సైదులు, మణిదీపు, మూల దుర్గా, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్, తెలగవరపు సురేష్, బు డికి వెంకన్న, గుడిమల్ల రత్తయ్య, అబ్బూరి కాంతయ్య, దగ్గుపాటి రవి, జాకోబు, రేచర్ల విశ్వనాథం, రేచర్ల ప్రభాకర్, రేచర్ల జనార్ధన్, రేచర్ల నరసింహారావు, కట్ల సాయికుమార్, గొల్లపూడి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎస్కే సైదా, మేడూరి రామారావు, మిట్టపల్లి సతీష్, విరపోలు వెంకటప్పయ్య, గ్రంధి ప్రవీణ్, మిట్టపల్లి శ్రీను, దాసరి రాము, బండ్ల కృష్ణ, ఏపూరి సతీష్, ఎస్కే రసూల్, షేక్ అఫ్జల్, శభాష్ రామారావు, ఎస్.కె అబ్దుల్, ఎస్డి అలీమ్ తదితరులు పాల్గొన్నారు

# మధిరలో ఘనంగా రేణుకాచౌదరి జన్మదిన వేడుకలు

## -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవ్వాజి ఆనందరావు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణు కా చౌదరి జన్మదిన వేడు కలను కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో స్థానిక రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవ్వాజీ ఆనందరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఆడబిడ్డ ఫైర్ బ్రాండ్ గా పేరెన్నికగన్న రేణుకాచౌదరి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఎంపీగా, మంత్రిగా ఆనాడు ఖమ్మం ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. న మ్ముకున్న కార్యకర్తలకు, నాయకులకు రేణుకాచౌదరి ఎప్పుడూ అండగానే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకటరవి మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, బాధా సత్యనారాయణ రెడ్డి, జల్లేపల్లి ప్రసాద్,నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు గుర్రాలకే స్థానిక టిక్కెట్లు

## -పార్టీ లైన్ తప్పితే సస్పెండ్ తప్పదు
## -దొంగ ఓట్ల తో అధికారంలోకి వచ్చిన బీజేపీ
## -జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రకాలుగా సర్వే చేసి గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం స్థానిక సంస్థల సమీక్షా సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో విజయం సాధించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీ న్యాయం చేస్తుందని అన్నారు. అభ్యర్థుల ఎంపిక పలు రకాలు గా సర్వేలు నిర్వహించిన తరువాత ప్రకటిస్తామని అన్నారు. పార్టీలో ఉంటూ ఎవరైనా లైన్ తప్పితే ఎంతటి వారైనా సరే క్రమశికణ కమిటి చర్యలు తీసుకుంటుందని అన్నారు. సస్పెండ్ చేసి తీరుతామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి విజయం సాధించాలని సూచించారు. పదేళ్లు అధికారంలో ఉండి టిఆర్ఎస్ ఏం సాధించిందని అన్నారు. స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకు కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సూచించారు. పార్లమెంట్లో ప్రశ్నిస్తే బిజెపి గొంతు నొక్కుతుందని అన్నారు. రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్ గా చిత్రీకరించడం దుర్మార్గం అన్నారు. దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన బిజెపికి మాట్లాడే అర్హత లేదన్నారు. రాజ్యాంగమును కాపాడుకునేందుకు క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి పాలన ఎమర్జెన్సీని కల్పిస్తుందని అన్నారు. ఆదాని అంబానీ ఆస్తులను పెంచేందుకు పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గెడ్డంగుల సంస్థ



చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ... జిల్లాలో నూటికి నూరు శాతం అన్ని స్థానాలలో గెలవాల్సిందేనని అన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,జిల్లా నాయకులు సౌజన్య, సత్యనారాయణ, నారాయణ,శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు, నాయకులు నాయకులు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, కొచ్చర్ల శ్రీనివాసరావు, మేకల వెంకటేశ్వర్లు, కొమ్మినేని విజయబాబు, వడ్లమూడి నరసయ్య, రాయపూడి నవీన్, చిదుమూల జాన్ రెడ్డి, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న,సురేష్ నాయక్,కడియాల నరేష్,ఎడవల్లి నాగరాజు, బోయిన వేణు,సూరేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు చేయూత

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్**

**ఆగస్టు 13 :**






స్వస్థలం చిట్యాల మక్తల్ మండలం, నారాయణ పేట జిల్లాకు చెందిన దాసరి వెంకటేష్ సతీమణి తిరుమల స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం కార్యక్రమానికి స్పందించి తమ వంతు సహాయంగా 25 నోట్ బుక్స్, 250 పెన్సిల్ ను ఈరోజు ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి అందించడం జరిగింది. స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేస్తున్న గొప్ప కార్యక్రమాలు వాట్సాప్, మధ్యామాల్లో రోజు చూస్తూ తాను వరకా రామారావు విద్యార్థిగా నేను జడ్ పీ హెచ్ ఎస్ కర్ని పాఠశాలలో ఉన్నపుడు అప్పట్లోనే అనేక సామజిక, సేవా కార్యక్రమాలు చేస్తూ వాటిని చూస్తూ విద్యానభ్యసించి, ప్రస్తుత%శీ% అదే పాఠశాలలో ఉన్నతమైన స్థానంలో ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఈ చిరు సహాయం చేస్తున్నందుకు సంతోషంగా ఉందని మాట్లాడారు. ఈ సహాయాన్ని అందించిన దాసరి వెంకటేష్, తిరుమల కి కుటుంబ సభ్యులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ ప్రతినిధి వరకా రామారావు వాలంటీర్లు కృతజ్ఞతలు తెలియజేశార.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ మహాసభను జయప్రదం చేయండి

## -జాజిరి శ్రీనివాస్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

**కల్లూరు ఆగస్ట్13(సూర్య న్యూస్):**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ ఈ నెల 18న కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద జరిగే మహాసభను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ కోరారు. చింతలపూడి జగ్గయ్య భవనంలో దోమతోటి పుల్లయ్య అధ్యక్షతనజరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాన్ని అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 1934 లో స్థాపించారు ,ఆ సంఘం నేడు కోటి మంది సభ్యులతో దేశవ్యాప్తంగా విస్తరించి కష్టజీవుల పక్షాన నికరంగా పోరాడుతున్నది ,దేశంలో నేటికీ 60 శాతం పైగా ప్రజలు వ్యవసాయ రంగం మీదఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఆరంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ఉద్దేశంతో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకు పోతున్నది, దానిపై ఆధారపడి జీవిస్తున్న ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి ఈ స్థితి నుండి బయట పడాలంటే వ్యవసాయరంగ పరిరక్షణ కోసం, గ్రామీణ ప్రజల జీవితాల మెరుగుదల కోసం జరుగుతున్న ఉద్యమాలు మరింత బలపడాలన్నారు. అటువంటి ఉద్యమాలు రూపకల్పనకు కల్లూరులో జరిగే డివిజన్ మహాసభలు దోహదపడతాయని అన్నారు. కష్టజీవుల హక్కులు ,చట్టాల రక్షణ కోసం,



కనీస వేతనాలు, ఉపాధి ,విద్య, వైద్యం, ఇల్లు, ఇళ్ల స్థలాలు, సాగుభూమి సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డివిజన్ వ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తుందన్నారు.సత్తుపల్లి డివిజన్ వ్యాప్తంగా పోడు భూములు ఇళ్ల స్థలాలు ఉపాధి హామీ సామాజిక సమస్యలపై పోరాడుతుందన్నారు. ఇలాంటి ఉద్యమాలు సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను ఈ మహాసభలో రూపొందిస్తామన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న శ్రమజీవుల హక్కుల రక్షణ కోసం చేస్తున్న ఉద్యమాలను డివిజన్ మహాసభల జయప్రదానికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తన్నీరు కృష్ణార్జునరావు , నాయకులు నాయుడు చందరరావు, రేస్ వెంకటేశ్వరరావు, రాజులపాటి కృష్ణారావు ,రాజులపాటి కృష్ణవేణి, బీరవెల్లి పెద్ద అంజి ,రావివెంకట సత్యం తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్ల పై నిలదిశామనే నేనెపంతో అక్రమ అరెస్టులు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

పార్లమెంటు నుండి ఈసీ కార్యాలయానికి బయలుదేరిన రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,మల్లికార్జున్ ఖర్గే లతో పాటుగా ఇండియా కూటమి ఎంపీలు అక్రమ అరెస్టును పాలేరు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ఓట్ల అవకతవకలపై విపక్ష పార్టీల ఎంపీలు ఆందోళన చేపట్టారని ఆయన తెలిపారు.ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ మొన్న లోక్ సభ లో ప్రశ్నించినప్పటికి అధికార పార్టీ సభ్యులు సమాధానం చెప్పలేదని ఆయన విమర్శించారు మంగళవారం ఇండియా కూటమి ఎంపీల తో కలిసి రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,మల్లికార్జున్ ఖర్గే ఈసీ కార్యాలయానికి వెళుతుండగా కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ వారిని అక్రమంగా అరెస్ట్ చేయించిందని ఆయన మండిపడ్డారు.రాహుల్ గాంధీ కి దేశ ప్రజలు అండగా ఉన్నారని ఆయన తెలిపారు. అరెస్ట్ లతో బీజేపీ పతనం మొదలయిందని ఆయన అన్నారు.

# మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే కందాల

## -పేదింటి గిరిజన ఆడ బిడ్డకు కందాల చేయూత...
## -వేముల సహాయ సహకారంతో ఈ చేయుత....
## -మీకు రుణపడి ఉంటాం పేదింటి గిరిజన ఆడ బిడ్డ భానుప్రియ...

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్....**



హట్యతండా గ్రామ వాసి గుగులోత్ తిమ్మి అనారోగ్యానికి గురి కావడంతో కూతురు భానుప్రియా వివాహం కుదరడంతో రేపు అనగా :14/08/2025 వివాహం నిశ్చయించారు కానీ వీరి కుటుంబంఆర్థికంగా పేదిళ్లు కావడం,తల్లి అనారోగ్యానికి గురి కావడంతో ఏమి చేయరు తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నటువంటి ఈ కుటుంబం గురించి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ కార్యకర్తల ద్వారా కందాళ దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లారు. వెనువెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి హుటా హుటినఆ కుటుంబానికి తన అనుచరుల సహాయంతో ఇది సహాయాన్ని వారికి అందించారు ఈ విషయం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకొని తన వంతు సహాయంగా 30,000 రూపాయలను మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆ పేదింటి బిడ్డకు మండల పార్టీ నాయకుల ద్వారా అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఆర్థిక సహాయం అందించినందుకు ఆ కుటుంబ సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి కి చరవాణి ద్వారా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూసుమంచి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య ,జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న మాజీ సర్పంచ్ లు భానోత్ కిషన్ నాయక్, పడిశాల గోపి, గ్రామ శాఖ అధ్యక్షులు గందు లింగయ్య,సంద్ర బజార్,వద్యా సైదులు నాయక్,సోషల్ మీడియా అధ్యక్షుడు వద్యా బాలకృష్ణ,జగిత్యా నాయక్ , బాధావత్ సైదులు నాయక్, వద్యా ఉపేందర్ స్థానిక నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తుముక్త సమాజం కోసం ప్రియదర్శిని విద్యార్థినుల ప్రతిజ్ఞ

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఖమ్మం ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ విద్యార్థినులు నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞలో పాల్గొన్న విద్యార్థినులు. మాదకద్రవ్యాల వల్ల కలిగే హానికరమైన ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండే సమాజ నిర్మాణం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందని , యువతలో ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవరచుకోవడం, బాధ్యతాయుత మైన పౌరులుగా మారడం కోసం ఈ ప్రతిజ్ఞ తీసుకున్నారని కళాశాల అధినేత కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి గోపాల్ మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని , మాదకద్రవ్యాలు వంటి చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండటం ప్రతి విద్యార్థి కర్తవ్యంగా భావించాలని, నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ ద్వారా మనం ఆరోగ్యవంతమైన, సుసంస్కృత సమాజ నిర్మాణానికి ముందడుగు వేయాలని, మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, వ్యక్తిత్వాన్ని కూడా దెబ్బతీస్తా యిని, మీరు అందరూ మీ జీవితంలో మంచి లక్ష్యాలను ఏర్పరుచుకుని, సమాజానికి ఆదర్శంగా



నిలవాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ, ఈ ప్రతిజ్ఞను కేవలం మాటలతో కాకుండా, ఆచరణలో కూడా అమలు చేయాలని, మ త్తు పదార్థాల నుండి దూరంగా ఉండటం మాత్రమే కాకుండా, మీ స్నేహితులు, కుటుంబసభ్యులు, సమాజంలో ఉన్న వారందరికీ కూడా ఈ విష యం పై అవగాహన కల్పించాలని, విద్యార్థులు జ్ఞానం, క్రమశిక్షణ, సత్ప్రవ ర్తనలో ముందుండాలని , ఈ ప్రతిజ్ఞ మనకు కేవలం వ్యక్తిగత క్రమశిక్షణను కాదు, సమాజానికి సానుకూల మార్పును కూడా అందిస్తుం దని, తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా పశు వైద్యుల సంఘం అధ్యక్షుడిగా అనంతుల హరీశ్

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:



ఖమ్మం జిల్లా పశు వైద్యుల సంఘం అధ్యక్షుడిగా డాక్టర్ అనంతుల హరీశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయన మూడోసారి జిల్లా పశు వైద్యుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయన మూడోసారి జిల్లా పశు వైద్యుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఖమ్మం నగరంలోని జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మానుకొండ రాకేశ్ కుమార్, కోశాధికారిగా డాక్టర్ రఘుపతి, ఈసీ సభ్యులుగా పశు వైద్యులు ఉష్రశ్రీ, శశిదీప్, జానీ, కృష్ణారెడ్డి, సృజన ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.ప్రదీప్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశు వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం.రమేశ్ బాబు, మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఉపేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు అశోక్, సుబ్బారావు, రాంజీ, బోనస్, సమీరా, స్వాతి, లత, ఇతర మండలాల చెందిన పశువైద్యులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో కూడిన యాదవ రైజింగ్ లా కలశ యాత్ర

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన రైజింగ్ లా రాజ్ కలశ యాత్ర రాష్ట్రాల మీదుగా నాలుగు నెలల నుండి సుదీర్ఘ యాత్రలో భాగంగా ఖమ్మం జిల్లాకు చేరుకున్న యాత్రకు నాయకన్ గూడెం వద్ద అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం జిల్లా ఇన్ ఛార్జ్ లోడంగి గోవర్ధన్ యాదవ్, ఘన స్వాగతం పలికారు. తదనంతరం భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. బుధవారం నాడు సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం మయూరి సెంటర్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కలశ యాత్ర భారీ ర్యాలీతో చేరుకున్నది. ఈ యాత్రలో యాదవ సంఘాల అభిమానులు యాదవులు, కార్యకర్తలు జై యాదవ్ నినాదాలతో ఖమ్మం నగరం మారు మ్రోగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కలశ యాత్ర లో పాల్గొన్న ప్రతి యాదవుడు అదృష్టవంతుడని, మన యాదవ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో చేపట్టడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. మాజీ సైనికుల విభాగం కన్వీనర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ వక్తలు మాట్లాడుతూ, ప్రపంచంలో ఈ దేశంలోనైనా సైనికుడు అమరవీరుడైతే ఆయన ఆశయాల సాధన కొరకు, త్యాగాలకు గుర్తుగా ఆ దేశ ప్రభుత్వాలు ఘనంగా గుర్తుపెట్టుకుంటారని, కానీ మన దేశంలో ఆనవాళ్లు కూడా చెరిపి వేస్తున్నారని, వీటికి నిరసనగా ఏప్రిల్ 13న బీహార్ లోని పాట్నాలో ప్రారంభమైన ఈ యాత్ర నవంబర్ 18 న ఢిల్లీకి చేరుకుంటుందని, అక్కడ జంతర్ మంతర్ వద్ద కోట్లాది యాదవుల సమక్షంలో ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నాయకన్ గూడెం, పాలేరు కూసుమంచి, జీళ్ళ చెరువు, తల్లంపాడు, పొన్నెకల్లు మీదుగా ఖమ్మంకు భారీ ఎత్తున ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ యాత్ర లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల పూర్తి పర్యటనలో యాదవ విజన్ సోషల్ మీడియా నిర్వాహకులు రాజశేఖర్ యాదవ్ నక్క మహేష్ యాదవ్ పాల్గొని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, దుబాకుల శ్రీను,జిల్లా మహిళా సంఘం కార్యదర్శి విజయలక్ష్మి, తెల్లబోయిన రమణ పొదిల సతీష్, బొల్లి కొమరయ్య మొరి మేకల కోటయ్య, మేకల నాగేశ్వరరావు సత్తి వెంకన్న, బండారు ప్రభాకర్, మల్లెబోయిన శ్రీనివాస్, ఎర్రబోయిన వీరభద్రం బారి నగేష్, తుపాతి రవికుమార్ గద్దం గంగయ్య బాలిన శ్రీశైలం, కాసాని గురవయ్య గద్దం మురళి దాసరి వెంకన్న, భూపతి యాదవ్ మేడిద మల్లేష్, మొరిమేకల నాగేశ్వరరావు కాకర్ల రాము, చెన్ను వెంకటరమణ మన్నె కృష్ణయ్య, మేకల సైదులు వాకధాని కోటేశ్వరరావు, సోమ సత్యనారాయణ వజ్జురి వెంకట రామారావు, పంపాద్రి, వలరాజు తదితర యాదవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వరదలపై బల్దియా నజర్

సూర్యా ప్రతినిధి ఖమ్మం



ఖమ్మం సమీప వరంగల్ జిల్లాల్లో భారీవర్షపాతం కొనసాగుతున్న నేపథ్యంలో, నగరంలోని వరద ముంపు ప్రాంతాల్లో అవసరమైన జాగ్రత్తలు తీసుకునే విధంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రత్యేకాధికారి జి. వేణుగో పాల్ తో కలిసి, నియమిత వార్డు అధికారులతో బుధవారం సమావే శం నిర్వహించారు. ముంపు ప్రభావం ఎక్కువగా ఉండే డివిజన్లను గుర్తించి, ఫస్ట్ వార్నింగ్ , సెకండ్ వార్నింగ్ ప్రాంతాల జాబితా పరిశీలించారు. ముంపు పరిస్థితుల్లో ఎప్పుడు అలర్ట్ ఇవ్వాలి, ఎప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి అనే అంశాలపై సూచనలు జారీ చేశారు.ప్రతి ముంపు ప్రభావిత డివిజన్లో వాలంట ీర్లను నియమించి, వారికి మైక్, టార్చ్లైట్, రైన్కోట్ వంటి అత్యవసర సామగ్రి అందించాలని ఆదేశించారు. వాలంటీర్లు నిరంతరం ప్రజలకు వరద పరిస్థితుల గురించి తెలియజేయాలని సూచించారు.అవసరమైతే ప్రజలను సకాలంలో రిహాబిలిటేషన్ సెంటర్లకు తరలించడానికి వాహ నాలు సిద్ధంగా ఉంచాలని, ముంపు ప్రాంతాల్లో జేసీబీలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజల విలువైన సర్టిఫికేట్లు, పత్రాలు తడవ కుండా ఉండేందుకు ప్లాస్టిక్ బ్యాగులు అందజేయాలని సూచించారు .ముంపు గురయ్యే ప్రాంతాల్లో మైకుల ద్వారా ముందస్తు ప్రకటనలు చేయాలని, అలాగే ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను ఎప్పటికప్పుడు రెడీగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

# ఆటోను ఢీకొన్న బైకు...

## -అక్కడికక్కడే ఇద్దరు మృతి.

ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :




ఆటో టూవీలర్ ఢీకొన్న సంఘటనలో ఆటో డ్రైవర్?, టూవీలరిస్ట్ ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన రూరల్ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరం దానవాయిగూడెం కాలనీకి చెందిన పల్లపు. నరేష్(28) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే మంగళవారం కూడా కిరాయికి వెళ్లాడు. అర్ధరాత్రి 12 దాటిన తరువాత రూరల్ మండలం నాయుడుపేట వైపుకు కిరాయికి వెళు ్ఎడగా మార్గమధ్యలో కరుణగిరి సమీపంలో గల మున్నేరు వంతెన మీదకు వెళ్లగానే వరంగల్ వైపు నుంచి అతివేగంగా వస్తున్న టూవీలర్ ఆటోను ఢీకొట్టింది.ఈ ఘటనలో ఆటో డ్రైవర్ నరేష్కు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే మరణించాడు. కాగా బొక్కల గడ్డ ప్రాంతానికి చెందిన టూవీలరిస్ట్ వున్నపు రామ్చరణ్సాయి (22) సైతం అక్కడిక్కడే మరణించాడు. బైక్ వెనకాల ఉన్న చల్లా వీరబాబు, రాంబాబు లకు సైతం గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్?కు తరలించి మృతుడు ఆటో డ్రైవర్? నరేష్ భార్య పల్లపు మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎం. రాజు తెలిపారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసిందని మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని,గ్రామాల్లోని చెరువులు,వాగులు అలుగుల వద్ద వరద ప్రవాహం ఉధృతంగా ఉన్నందున ఎవరు ఆ ప్రాంతాలకు వెళ్ళొద్దని కోరారు.పారుతున్న నీటిలోకి ఎవరు దిగవద్దని, చేపల వేటకు వెళ్ళొద్దని కోరారు.అత్యవసర సమయాల్లో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులు సేవలు పొందాలని అన్నారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

# ఏకదాటిగా కూరుస్తున్న వర్షం

## -జలమయమైన రహదారులు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



పెనుబల్లి మండల వ్యాప్తంగా బుధవారం మధ్యాహ్నం నుండి వర్షం దంచికొడుతుంది. ఏకదాటిగా కురుస్తున్న భారీ వర్షానికి పెనుబల్లి మండలంలో వీ.ఎం.బంజర్ లో జాతీయ రహదారి పై వరద ప్రవహిస్తుంది. ద్విచక్ర వాహనాదారులు, పాదచరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజ్ వ్యవస్థ సరిగ్గా లేకపోవటంతో వీ.ఎం.బంజర్ లోని అంతర్గత రహదారులు జలమయం అయ్యాయి.

## దశదిన కర్మలకు హాజరైన డాక్టర్ మట్టా



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండలంలో పలు కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరామర్శించారు. ఇటీవల మరణించిన పెనుబల్లి మండలం వి.ఎం బంజర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ సిఐ జెన్నారెడ్డి నర్సి రెడ్డి సతీమణి జెన్నారెడ్డి విజయ, పోలు నాగమణి దశ దిన కర్మ హాజరైయ్యారు. వారి ఇరువురి చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, చీకటి చిన్న నరసింహారావు, కీసరి శ్రీనివాసరెడ్డి, అలుగోజు చిన్న స్వామి, బొర్రా కోటేశ్వరరావు, గోగినేని రమేష్, వంగ దామోదర్, పోతురాజు కిషోర్, కర్నాటి వీర భద్రారెడ్డి, మల్లెల రాజ, రాజ్ కుమార్, కిరణ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కాకతీయ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్‌ను అందుకున్న

### -చెరువుమాధారం వాసి నందిగామ భాగ్యలక్ష్మి




నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని చెరువుమాధారం గ్రామానికి చెందిన నందిగామ భాగ్యలక్ష్మి గోల్డ్ మెడల్ ను అందుకున్నారు.కాకతీయ యూనివర్సిటీలో లైబ్రరీ సైన్స్ కోర్స్ లో అత్యంత ప్రతిభ ను కనపరిచి ప్రథమ స్థానం ర్యాంకు ను సాధించారు.ఈ సందర్భంగా వైస్ చానల్సర్ ప్రతాప్ రెడ్డి, గ్రంథాలయం ఇంచార్జీ రాధికరాణి ల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ను అందుకున్నారు.ఈ సందర్భంగా స్థానికులు బుధవారం గోల్డ్ మెడల్ అవార్డు గ్రహీత భాగ్యలక్ష్మి ని ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రులు రాజశేఖర్-రాధ లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిది

### -జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోదలి గోవిందరావు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంలాంటిదని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు అన్నారు. కోనాయి గూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుం దని అన్నారు.రాష్ట్ర మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవతో పాలేరు లో శర వేగంగా బాధితులకు చెక్కులు అందుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ను శరవేగంగా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తారని పేర్కొన్నారు.పదేళ్ల గా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం రేషన్కార్డులు ,ఇందిరమ్మ ఇళ్లు ను అందిస్తున్నట్లు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొచ్చర్ల శ్రీనివాసరావు,మాజీ ఉపసర్పంచి వడ్లముడి నరసయ్య, నాయకులు మేకల వెంకటేశ్వర్లు,కొమ్మినేని విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.....

**-అనుదీప్ దురిశెట్టి,-ఆకస్మిక వరదల సమయంలో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం**

**-అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**

**-తిరుమలాయపాలెం మండలంలోని రాకాసి తండా వద్ద ఆకేరు నది వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఆజ్మీరతండా శివారు, రాకాసితండా సమీపంలోని ఆకేరు నది పై నిర్మించిన అక్విడెక్ట్ బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భారీ వర్షాలకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా



లోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ జిల్లాలు వరంగల్, మహబూబా బాద్ లోని అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆ ర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరా వృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ స్పష్టంగా తెలిపారు.వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు.

అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా యలమందుల జగదీష్

**- ఏకగ్రీవంగా ఎన్నికైన జగదీష్ ను అభినందించిన రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు నరాల రుక్మారావు, రఫీ**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా యలమందల జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం ఫౌండర్ శికిలంభట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు నరాల రుక్మారావు, రఫీ లు పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిగూడెం మారెమ్మతల్లి గుడివద్ద బుధవారం తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ ఫౌండర్ శికిలంభట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు నరాల రుక్మారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడ తూ... అసోసియేషన్ లో సీనియర్ గా నిబద్ధత కలిగి పనిచేస్తున్న ఖమ్మం జిల్లా కైకొండాయిగూడెం గ్రామానికి చెందిన యలమందల జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన జగదీష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మ్యారేజ్ బ్యూరోల మీడియేటర్ ల సమస్యల పరిష్కారం కోసం, అదేవిధంగా సంఘం బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తానని, ఎక్కడో ఉన్న అమ్మాయిని, మరెక్కడో ఉన్న అబ్బాయిని కలిపి వివాహం చేయడం అది ఎంతో పుణ్యకార్యమని అన్నారు. సమాజంలో 26ఏళ్లుగా అనుభవమున్న తనను అధ్యక్షునిగా, మహ్మద్ ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ పెద్దలు తన మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం అభివృద్ధికి తోడ్పడతానని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, బాబు, వెంకటనారాయణ, చంద్రకళ, సంధ్యారాణి, కర్నాటి నాగమణి, నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి..

### -ప్రిన్సిపాల్ షేక్ బురాన్...



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గురుకుల ప్రిన్సిపాల్ షేక్ బురాన్ కోరారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల డిగ్రీ, జూనియర్ గురుకుల కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ షేక్ బురన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధకద్రవ్యాలు వినియోగిం చడం వలన జరిగా అనర్ధాలు, అనారోగ్య మానసిక సమస్యలు, కుటుంబం సమాజంలో ప్రభావితం అవుతుందని అవగాహన కల్పించారు. విద్యార్థి దశనుండే మాదాక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేస్తూ, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# నాయకులం కాదు మీ సేవకులం

### -మాట ఇచ్చాం.. నిలబెట్టుకుంటాం
### -మాటల్లో కాదు చేతల్లో చూపిస్తాం
### -సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

మేం నాయకులం కాదు మీ సేవకులం.. మీ ఇంటి ఆడ బిడ్డగా మీకు అండగా ఉంటానని,మీ సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఎన్నికల సమయంలో మేము ఇచ్చిన మాటను మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తామని స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం మండలంలో ఆమె పర్యటించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మండలంలోని 24 గ్రామాల్లో పర్యటించి 113 మంది లబ్ధిదారులకు 32,73,500 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమవుతూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటూ



కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పథకాలను వివరించారు. నియోజకవర్గ ప్రజలందరూ తనని తమ ఇంటి ఆడపడుచు గా భావించి శాసనసభ్యురాలుగా హెూదా కల్పించినందుకు నాయకురాలిగా కాకుండా సేవకురాలుగా ఉండి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నాయకురాలిగా..వైద్యురాలిగా ద్విపత్రాభినయం చేస్తున్న ఎమ్మెల్యే



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

24 గ్రాములు,113 మ ంది లబ్ధిదారులు ఒకవైపు ఎడతెరిపిలేని వర్షం, అం యినా ఏమాత్రం విసుగు చెందకుండా,తన మోము లో చిరునవ్వు చెదరకుం డా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఒకవైపు నాయకురాలిగా మరోవైపు వైద్యురాలుగా ద్విపత్రాభినయం చేస్తూ సాగింది స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పర్యటన. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో భోజనానికి కొంతసేపు కేటాయిస్తే ఆ సమయంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఓ మహిళ అనారోగ్యంతో తన కొడుకు ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే రిపోర్టులను పరిశీలించి బాధితులకు తగు సూచనలు చేసి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు తన వృత్తిపట్ల తనకున్న నిబద్ధతను చూసి అందరూ మెచ్చుకున్నారు.

## మున్నేరు రిటైనింగ్ వాల్ కు భూములివ్వబోమన్న నిర్వాసితులు

### -ఎస్టీ కమిషన్ ముందు బాధితుల వినతి
### -నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యల భరోసా
### -ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ స్పందన

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరంలోని మున్నేరు పరివాహ ప్రాంతంలో జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణం కారణంగా భూములు, ప్లాట్లు, ఇండ్లు కోల్పోయే నిర్వాసితులు తమ ఆవేదనను ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు వినతిపత్రం ద్వారా తెలియజేశారు. బుధవారం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మానికి వచ్చిన హుస్సేన్ నాయక్‌కు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో కలిసి ఎన్ఎస్పి గెస్ట్ హౌస్‌లో మున్నేరు బాధితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ, సుమారు 50 ఎకరాల ప్రైవేటు భూములు, స్థలాలను స్వాధీనం చేసుకోవడానికి రెవెన్యూ శాఖ గుర్తింపు పూర్తి చేసిందని, ఇందులో 250 మందికి పైగా ప్లాట్ యజమానులు, ఇళ్ల యజమానులు ప్రభావితులుగా ఉన్నారని తెలిపారు. మున్నేరు ఒడ్డున భూముల ప్రస్తుత మార్కెట్ విలువ రూ.3 కోట్ల నుండి రూ.4 కోట్ల వరకు ఉందని, ఆ మేరకు లేదా మూడింతల పరిహారంతోనే భూములు ఇవ్వగలమని స్పష్టం చేశారు. తక్కువ రేటుతో భూములు స్వాధీనం చేసుకోవడం తమ జీవనాధారంపై నేరుగా దాడి అవుతుందని, పరిహారంపై స్పష్టత లేకపోవడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తోందని



వాపోయారు. ప్రజా అవసరాల పేరుతో ప్రభుత్వం బలవంతంగా భూములు తీసుకోవడాన్ని అంగీకరించబోమని, “మా కుటుంబాలను వీధిన పడేస్తారా? చావనైనా చస్తాం, కానీ పరిహారం లేక భూములివ్వం” అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తామని, ఇప్పటికే కొందరు యజమానులు స్టే ఆర్డర్లు తెచ్చుకున్నారని వెల్లడించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన హుస్సేన్ నాయక్, నిర్వాసితుల సమస్యలను శ్రద్ధగా విని, తగిన విధంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సన్నీ ఉదయ ప్రతాప్ , నున్న రవికుమార్, రవి రాథోడ్, మందడపు సుబ్బారావు , గల్లా సత్యనారాయణ, మంద సరస్వతి, శ్యామ్ రాథోడ్, మోహన్ రాథోడ్,శామ్ రాథోడ్ , మేకల నాగేంద్ర, తడుపునూరి రవీందర్, వీరవల్లి రాజేషు, దార్ల మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విజయకళాశాలలో"మాదకద్రవ్యాల వినియోగం వ్యతిరేకతపై అవగాహన



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మాదకద్రవ్యాల వినియో గం వల్ల యువత చెడిపోతుందని దానివల్ల కుటుంబ ఆర్థికంగా సామాజికంగా ఇబ్బందులు గురవుతున్నారని జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ ఎం బి ఎ) కార్యక్రమాలలో భాగంగా 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తనికెళ్ళ సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని బుదవారం నిర్వహి%శీ%చ్చారు. ఈ సందర్భంగా హాజరై డాక్టర్ ప్రణహీత్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ గురించి,వాటి వల్ల జరిగే దుష్పరిణామాల గురించి,యువత ఎలా నష్టపోతున్నారు డ్రగ్స్ ప్రమాదం గురించి వివరించారు. వాటిబారిన పడిన వారినీ విముక్తి చెందాలి దానిపై అవగాహన చేసారు. అంతే కాకుండా డి అడిక్షన్ సెంటర్ గురించి రిహబిలెషన్ సెంటర్స్ గురించి వివరించారు. యువతే కాకుండా డ్రగ్స్ వాడే ప్రతి ఒక్కరూ దాని నుండి విముక్తి కావాలని కోరారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చెపించారు. ఈ కార్యక్రమంలో విజయ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్ న్ పారుపల్లి విజయలక్ష్మి ప్రిన్సిపల్ డాక్టర్ %ు%. చిన్నయ్య , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్. డాక్టర్ శ్రీనివాస్ , ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా, జిల్లా మహిళా సాధికార కేంద్రం కోఆర్డినేటర్ ఎస్ డి సమ్రీన్,ఎన్ ఎం బి ఏ కోఆర్డినేటర్ మానస, కాలేజీ వివిధ విభాగాల అధిపతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు...

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం తల్లాడ మండల తహసిల్దార్ కార్యాలయాలయ్యాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు,భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తల్లాడ తాసిల్దార్ వి. సురేష్ కుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కె.వి రత్నం గారిని కలిసిన లింగాల ముత్తమాల

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



ఖమ్మం జిల్లా సీనియర్ రాజకీయ నేత పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన కె.వి రత్నం ని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మరియు ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నేత ముత్తమాల ప్రసాద్ కె.వి రత్నం నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో కెవి రత్నం రాజకీయ అనుభవాలు ప్రజలకు అందించిన సేవలను చర్చించుకున్నారు ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ నేత లింగాల రవికుమార్ చేస్తున్న కృషిని అభినందిస్తూ రాజకీయాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు

సూర్య
www.suryaa.com
గురువారం 14 ఆగష్టు 2025

# ది హిందూ జి.ఎన్.రావుకు గోల్డ్ మెడల్

ఖమ్మం (సూర్య బ్యూరో):



ది హిందూ సీనియర్ ఫోటోగ్రాఫర్ జి ఎన్ రావుకు 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి వారి సౌజన్యంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీలో ఫోటో జర్నలిజం లో బెస్ట్ ఫోటోగ్రఫీలో గోల్డ్ మెడల్ తో పాటు క్యాష్ అవార్డ్ గెలుచుకున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పోటీల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది ఫోటో జర్నలిస్టులు పోటీపడ్డారు. ఈ పోటీల్లో ఫోటో జర్నలిజం విభాగంలో ఫస్ట్ బెస్ట్ అవార్డును G N RAO సాధించారు. ఈ అవార్డును ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఈనెల 19న ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, జనసేన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, మాజీ పార్లమెంటు సభ్యులు గోకరాజు గంగరాజు చేతుల మీదుగా ఈ అవార్డును విజయవాడలో అందుకోనున్నారు. ఈ సందర్భంగా తను ఎంపిక చేసిన ఫోటోగ్రఫీ కాంటెస్ట్ చైర్మన్ టి శ్రీనివాస్ రెడ్డి కి జి ఎన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు,-వైరా ఏసీపీ రహేమాన్

ఖమ్మం (సూర్య బ్యూరో):



భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలోప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని వైరా ఏసీపీ రహేమన్ తెలిపారు. ప్రధానంగా వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని పెర్కొన్నారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం ఆందిచాలని సూచించారు. వైరా డివిజన్ లో ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ.

# డా.కడవెండి వేణుగోపాల్ వారి శ్రీమతి అరుణ కు అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్ రాజ్‌భవన్‌కు ఆహ్వానం

ఖమ్మం (సూర్య బ్యూరో):



పర్యావరణ పరిరక్షణ సేవలలో తన సేవలకు గుర్తింపుగా ఈసిఓ – క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ సంస్థ సంస్థాపకులు అధ్యక్షులు డా. కడవెండి వేణుగోపాల్ వారి సతీమణి అరుణ కు 2025 ఆగస్టు 13న అరుణాచల్ ప్రదేశ్ లోని ఇటానగర్ రాజ్‌భవన్‌లో గౌరవనీయ అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎల్టి జీఈఎన్ కైవల్య త్రివిక్రమ్ పర్ణయిక్ కలిసి , పర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ రహిత సమాజంపై ప్రతిపాదనను సమర్పించేందుకు ఆహ్వానం అందింది . ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ , అడవుల సంరక్షణ , జీవ వైవిధ్యం కాపాడటం , కాలుష్య నివారణ , ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు అలాగే దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ రహిత భారత్ సాధన కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చలు జరగనున్నాయి . అంతేకాక స్థానిక ప్రజలలో పర్యావరణ చైతన్యం పెంచేందుకు సంయుక్త కార్యక్రమాలు , విద్యాసంస్థలలో అవగాహన శిబిరాలు , యువతలో వృక్షారోపణపై ఆసక్తి పెంచే ప్రణాళికలపై కూడా గవర్నర్ తో చర్చించనున్నారు . డాక్టర్ వేణుగోపాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "దేశ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత . గవర్నర్ తో జరగబోయే ఈ సమావేశం ద్వారా అరుణాచల్ ప్రదేశ్లోని అతి దూర ప్రాంతాలలో కూడా పచ్చదనం , స్వచ్ఛత , ప్లాస్టిక్ రహిత జీవన విధానాన్ని ప్రోత్సహించేలా పలు కార్యక్రమాల గురించి వివరిస్తామని" అని పేర్కొన్నారు . డాక్టర్ కడవెండి వేణుగోపాల్ ఆధ్వర్యంలోని ఎకో క్లబ్ ఎన్విరాన్‌మెంటల్ సొసైటీ ఈ సమావేశంలో అరుణాచల్ ప్రదేశ్‌లో ఎకో – టూరిజం అభివృద్ధికి సంబంధించిన పలు నిర్మాణాత్మక సూచనలను మరియూ రెప్రెజంటేషన్ గౌరవనీయ గవర్నర్ కి అందజేయనుంది . ఈ సూచనల్లో సహజ వనరులను కాపాడే పర్యాటక మార్గాల రూపకల్పన , పర్యావరణ హిత వసతి సౌకర్యాల అభివృద్ధి , ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించే పథకాలు , స్థానిక గిరిజన సంప్రదాయాలు మరియు జీవనశైలిని ప్రోత్సహించే సాంస్కృతిక పర్యాటక కార్యక్రమాలు , అలాగే పర్యాటకులను పర్యావరణ అవగాహన కలిగించే వర్క్‌షాప్‌లు , వృక్షారోపణ కార్యక్రమాలతో అనుసంధానం వంటి అంశాలు ఉంటాయి అని డా కడవెండి వేణుగోపాల్ తెలియజేశారు .

# యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం చంద్రావతి

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

పంటలు కారు సీజన్లో రైతులకు సరిపడా యూరియా అందించడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ చంద్రమతి ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం గోపారం సొసైటీ కార్యాలయం వద్ద రైతులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా విషయం తెలుసుకున్న చంద్రావతి, రైతు మండల మాజీ కన్వీనర్ కిలారు మాధవరావు తో పాటు రైతులతో కలిసి కార్యాలయం వద్దకు చేరుకొని రైతులతో కొంత సేపు ముచ్చటించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి బాలాజీ తో ఆమె మాట్లాడుతూ కొలత లేదని చెబుతున్న మీరు యూరియా కోసం రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎందుకు క్యూ కడుతున్నారని ఆమె నిలదీశారు. ఏదైనాప్పటికీ రైతు పక్షపాతిగా ఉంటున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయకుండా ఇబ్బందులు పెట్టిందని రెండు లక్షల పైబడి ఉన్న ప్రతి రైతు పై మొత్తం చెల్లిస్తే వారికి రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి చేయకుండా రైతులను మోసం చేసిందని ఆమె ఆరోపించారు. జిల్లాలో ముగ్గురు మంత్రుల ఉన్న రైతులకు కష్టాలు తప్పట్లేదని గొప్పలు చెప్పుకునే వీళ్ళు అభివృద్ధిలో శూన్యం అని ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులకు ఇబ్బంది లేకుండా కాంప్లెక్స్ ఎరువులు గాని యూరియా గాని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఆమె వెంట ఖాదర్ బాబు, గోపాలరావు శీను, కుమార్,నాగేశ్వరావు,తదితరులు ఉన్నారు.



# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిది

## -జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడాలి గోవిందరావు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంలాంటిదని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు అన్నారు. కోనాయిగూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. రాష్ట్ర మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవతో పాలేరు లో శర వేగంగా బాధితులకు చెక్కులు అందుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ను శరవేగంగా పూర్తి చేసుకునేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తారని పేర్కొన్నారు. పదేళ్ల గా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం రేషన్కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ను అందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొచ్చర్ల శ్రీనివాసరావు,మాజీ ఉపసర్పంచి వడ్లమూడి నరసయ్య, నాయకులు మేకల వెంకటేశ్వర్లు,కోమ్మినేని విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలుగుమట్ల విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీల పంపిణీ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలుగుమట్ల విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి ఆర్ టి యు మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులందరూ కూడా తప్పనిసరిగా ఆంగ్లభాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు, ఆంగ్ల భాష పరిజ్ఞాన పెంపొందించుటలో ఇంగ్లీష్ డిక్షనరీలు ప్రముఖ పాత్ర వహిస్తాయని,విద్యార్థులు అందరూ కూడా ఈ డిక్షనరీలు తప్పనిసరిగా తమ దైనందిన జీవితంలో ఉపయోగిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ డిక్షనరీల పంపిణీ కార్యక్రమం హెల్పింగ్ హాండ్ సభ్యులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మద్దినేని ప్రసాద్ రావు మనవరాలు కుమారి మేఘన పుట్టినరోజు సందర్భంగా ఈరోజు ఈ పాఠశాలలో వితరణ గా అందించారు, కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు ప్రమీల మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలను కొనియాడారు భవిష్యత్తులో ఇంకా తమ పాఠశాలకు సహాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సిరిపురపు రమణారావు పాఠశాల సిబ్బంది ఉదయలక్ష్మి రవి కిరణ్, రాంప్రసాద్,సత్యవతి, పుష్పలత,విజయ కుమారి, బ్రహ్మాజీ లు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి నేను సైతం





### విద్యార్థుల కలలకు నూతన అధ్యాయం ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్

### విద్యార్థుల భవిష్యత్తు కోసం బలమైన పునాది వేయడమే నా లక్ష్యం

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**అశ్వారావుపేట రూరల్,సూర్య (మేజర్ న్యూస్)** - విద్యార్థుల్లో లక్ష్యసాధన స్ఫూర్తి ఆత్మవిశ్వాసం నింపే లక్ష్యంతో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేపట్టిన ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ కార్యక్రమం బుధవారం అశ్వారావుపేట మండలం సున్నంబట్టి అనంతారం కావడిగుండ్లలోని ప్రభుత్వ హాస్టళ్లలో ఉత్సాహంగా జరిగింది.ప్రత్యేకంగా ఐటీడీఏ పరిధిలోని విద్యార్థుల కోసం హైదరాబాదు నుండి మోటివేషన్ స్పీకర్ల బృందాన్ని తీసుకువచ్చి భవిష్యత్తు ప్రణాళిక కష్టపడి చదివితే సాధించే విజయాలు, సమయం విలువ మరియు జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అవసరమైన ఆత్మవిశ్వాసంపై చక్కని బోధన అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. వాటిని వినియోగించుకోవడానికి విద్యార్థుల (ఇన్స్పైర్, ఇగ్నైట్) మనసులో అగ్ని కళ్లలో కలలు ఉండాలి అనే ఈ కార్యక్రమం ద్వారా ఆ చైతన్యం కలిగించడం తన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, ఏటిడబ్ల్యూఓ చంద్రమోహన్, ఎంఈఓ ప్రసాదరావు అధికారులు స్థానిక విద్యాశాఖ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా యామాల చందు ఎన్నిక



**అశ్వారావుపేట టౌన్, సూర్య(మేజర్ న్యూస్)** - అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా యామాల చందుని నియమించారు.నారా లోకేష్ ఆదేశాల మేరకు అశ్వరావుపేట నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అశ్వరావుపేట నియోజకవర్గ యువ నాయకుడుగా యామాల చందు( యూత్ అధ్యక్షుడిగా ) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యామాల చందు మాట్లాడుతూ తాను నియోజకవర్గ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని, పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేసి పార్టీని ముందుకు తీసుకెళ్తామని, త్వరలో అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజలలోకి వెళ్తామని ఆయన తెలియచేశారు.ఈ సమావేశంలో అశ్వరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కట్రం స్వామి దొర. మండల పార్టీ అధ్యక్షుడు నార్లపాటి శ్రీనివాసరావు, ఉదయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# శివశక్తి దండు సారికకు అరుదైన గౌరవం

### 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సారికకు వల్లూరి ఫౌండేషన్ బంగారు నంది, పద్మచక్ర అవార్డుల ప్రధానం



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)** - ఇల్లందు పట్టణానికి చెందిన శివశక్తి దండు సారికకు(సారయ్య) అపూర్వ గౌరవం లభించింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ శివశక్తి దండు సారికకు బంగారు నందితో పాటు పద్మచక్ర అవార్డులను అందించి గౌరవించనుంది. ఈ సందర్భంగా దండు సారిక ఓ ప్రకటనలో మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ తరపున శివశక్తిగా తాను చేస్తున్న పనులు, సేవలకుగాను ఈనెల 17న హైదరాబాదులోని రవీంద్రభారతిలో తనకు బంగారు నంది, పద్మచక్ర అవార్డులు లభించనున్నాయని తెలిపారు. శివశక్తి అయిన తనకు ఇంతటి గొప్ప గౌరవం లభించడం ఎంతో సంతోషంగా ఉందని, తనకు ఇంతటి గౌరవాన్ని అందిస్తోన్న రాష్ట్రప్రభుత్వ సౌజన్యంలోని జీసీఎస్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని శివశక్తి దండు సారిక పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

### బీఆర్ఎస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు ఓగ్గిలా పూజా



**అశ్వారావు పేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్)** - రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడానికి పార్టీ నాయకులు శ్రేణులంతా ఏకతాటిపై నిలబడాలని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు ఓగ్గిలా పూజా బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పార్టీ శ్రేణులను సమన్వయం చేసి స్థానిక సంస్థల ఎన్నికల కొరకు సంసిద్ధులను చేయాలని పేర్కొన్నారు. గత 2019 ఎన్నికల్లో అశ్వారావుపేటలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలతో పాటు మెజార్టీ ఎంపీటీసీ, సర్పంచి పదవులను కైవసం చేసుకుందని నేడు అదే స్ఫూర్తితో గ్రామ గ్రామాన పార్టీ నాయకులందరూ సమన్వయంతో పనిచేసి ఏకతాటిపై నిలవాలన్నారు. చిన్నచిన్న విభేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి ఐకమత్యంతో పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి మద్దతుగా నిలిచి విజయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆమె సూచించారు.

# భూభారతిలో తొలి రిజిస్ట్రేషన్ విజయవంతం

### హర్షం వ్యక్తం చేసిన రైతులు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)** - తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవిన్యూ సదస్సులలో అశ్వాపురం మండలం నుండి తొలి అప్లికేషన్ సక్సెస్ ఫుల్ గా రిజిస్ట్రేషన్ చేసారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మణిదర్ మీడియా తో మాట్లాడుతూ అశ్వాపురం రెవిన్యూ పరిధిలో జగ్గారం గ్రామ నివాసితుడు ఎల్లావుల శ్రీనివాసరావు గత ఫిబ్రవరి నెలలో మరణించగా ఇటీవల వారు రెవిన్యూ సదస్సు లో దరఖాస్తు చేసుకొన్నారు. తహసీల్దార్ ఆ భూమి కి సంబందించిన కుటుంబ సభ్యులందరికి నోటీసులు జారీ చేసిన 10 రోజుల తర్వాత ఎటువంటి అభ్యంతరాలు నమోదు కానందున బుధవారం రోజు శ్రీనివాస్ భార్య అయిన ఎల్లావుల ధనమ్మ కి సక్సెషన్ రిసిస్ట్రేషన్ చేసారు. రైతు కుటుంబం అంత హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో ఆపరేటర్ అనుదీప్, రేణుక, సాగర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అత్యవసరమైతే తప్ప.. ప్రయాణాలు చేయొద్దు

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్)** - అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాలలో అధికారులు ఎప్పటికప్పుడు వరద ఉధృతి గురించి తెలుసుకోవాలన్నారు. నియోజకవర్గంలో వరద ఉధృతంగా ప్రవహించే ప్రాంతానికి ప్రజలు వెళ్లొద్దన్నారు. పట్టణాలు, గ్రామాల్లో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి సమాచారం తెలుసుకొని సంబంధిత రెవెన్యూ అధికారుల సహకారంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దన్నారు. వాగులు, రోడ్లు, బ్రిడ్జిపై నుంచి వెళ్తున్న వరుద ప్రవాహాన్ని దాటే ప్రయత్నం చేయొద్దన్నారు. సెల్ఫీల కోసం పొంగుతున్న వాగులు, చెరువుల వద్దకు ప్రజలు వెళ్లొద్దని సూచించారు.

# బోడు గ్రామ సమీపంలో పంటల పరిశీలన శాస్త్రవేత్తలు



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)** - టేకులపల్లి మండలంలోని బోడు గ్రామ సమీపంలో కృషి విజ్ఞాన కేంద్రం, కొత్తగూడెం శాస్త్రవేత్తల శాస్త్రవేత్తల బృందం, సేద విభాగపు శాస్త్రవేత్త డాక్టర్.టి. భారత్, విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్. ఎన్ హేము శరత్ చంద్ర,ఉధాన శాస్త్రవేత్త బి.శివలు మొక్కజొన్న పంటలలో క్షేత్ర పరిశీలన చేయడం జరిగిందని టేకులపల్లి వ్యవసాయ సిబ్బంది బుధవారం తెలిపారు.ఈ అధిక వర్షాలలోగా ప్రత్తి పంట, సెంటీమీటర్ నీరు నిలువకుండా, చూసుకోవాలని సంచించారు. అధిక తేమ ఉండటం వల్ల, ప్రత్తి పంటలో వేర్లు కుళ్లీ, మెగ్నిషియం థామి లోపం వచ్చే అవకాశం ఉందన్నారు. వరి, ప్రత్తి పంట నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు, అటర్ టకి లేదా, కార్బెండజమ్ 1 గ్రాము, లీటర్ నీటికి కలుపుకొని, ప్రత్తి మొక్కలు,గుంపులు,గుంపులుగా ,చనిపోయిన ప్రదేశాలలో ఆ దాలిణాన్ని ,మొక్కల మొదళ్ళలలలో పోయాలన్నారు. అదే విధంగా అధిక తేమ ఉన్న పరిస్థితులలో, మొక్క పోషకాలను తీసుకోలేదు, కాబట్టి 19-19-19 లేదా 13-0-45 (కె) 10 గ్రాముల , ఒక లీటర్ నీటికి, కలుపుకొని పైపాటుగా పిచికారి చేసుకుంటే, పత్తి పంటను అధిక తేమ పరిస్థితులనుండి, కాపాడుకోవచ్చునని రైతులకు సూచించారు.నేరుగా వెదజల్లే పద్ధతిలో, విత్తిన వరి క్షేత్రాన్ని పరిశీలించిన ,తరువాత కలుపు ఎక్కువ ఉండటం వల్ల, కలుపు నివారణకు స్టైలోపాప్ బ్యుటైల్ పెనాక్సులమ్ అనే కలుపు మందును,అటర్ను, 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేయాల్సిందిగా రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలోగా బోడు వ్యవసాయ విస్తరణ అధికారి పి. రమేష్, రైతులు బి.సైదులు నాయక్, నరేందర్, సక్రు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులచే ప్రతిజ్ఞ



**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** - టేకులపల్లి మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే బిసి గురుకుల హాస్టల్ లో టేకులపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యత విద్యార్థులు యువత మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యానికి హానికరం చట్టరీత్యా నేరం, డ్రగ్స్ కి దూరంగా ఉండి విలువైన జీవితాన్ని కాపాడుకోవాలని విద్యార్థులచే స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఎ రాజేందర్ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎవరైనా మత్తు పదార్థాలకు అక్రమ రవాణా వినియోగం చేస్తున్నట్లయితే వారి గురించి సమాచారం పోలీసులకు డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటు తో బీజేపీ సీనియర్ నేత మృతి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలం లచ్యతండా గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు భూక్య మంగ్య ( 78 ) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. పలు సేవాకార్యక్రమాల్లో ఆయన క్రియాశీలకంగా పనిచేశారు. మంగ్య మృతిపట్ల బీజేపీ జిల్లా, మండల నాయకులు సంతాపం తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలాజీ నాయక్, తిక్క వెంకటేశ్వర్లు, ధరావత్ డ్రైసింగ్, మండల నాయకులు శంభు నాయక్ తో పాటు పలువురు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జననేత మడత వెంకట్ గౌడ్



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో జరిగిన బంధువుల వివాహ వేడుకకు ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడత కుటుంబసభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం

### ప్రమాదాల పట్ల జాగ్రత్తలపై రైతులకు అవగాహన

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వాపురం మండలంలో పొలం బాట కార్యక్రమంలో మణుగూరు ఏడిఈ ఉమా రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికిరైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. దీనిని ఉద్దేశించి ఏడిఈ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు పలు సూచనలు తెలియజేశారు. పంట పొలాలలో రైతులు విద్యుత్ మోటార్లు వేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రమాదాల భార్య పడుతున్నారని వారన్నారు. రైతులకు విద్యుత్ శాఖ అధికారులు ఇలాంటి అవగాహన సదస్సుని కల్పించడాన్ని రైతులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మణిదీప్ , సిబ్బంది ఫోర్ మెన్ శ్రీనివాస్ , సాధిక్ , శ్రీను, నాగరాజు, చందు, రైతులు స్వర్గం నరసయ్య, స్వర్గం వీరరాఘవులు, పడదాం వీరన్న, మంగి వెంకటరమణ, సూడి సుందర్ రెడ్డి, సురకంటి ఎల్లారెడ్డి, గంధసిరి ఉప్పలయ్య, తెడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష





**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)–** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ. మల్లేశ్వరి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు అధికారులు బుధవారం తెలిపారు. మండలం లో పనిచేస్తున్న 36 గ్రామపంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి ప్రభుత్వ పథకాల అమలు నిర్వహణపై సమీక్ష సమావేశం జరిగిందన్నారు.ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఇల్లు, వన మహోత్సవం తదితర అంశాలపై అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి, అదనపు కార్యక్రమ అధికారి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, కార్యదర్శులు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# రైతులపై నిరంకుశత్వాన్ని అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం

### అఖిలపక్షం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన ప్రదర్శన



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని రైతులపై నిరంకుశ తత్వాన్ని అవలంబిస్తుందని అఖిలపక్ష నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, మాజీ సర్పంచ్ కొమరం శాంతయ్య, బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు. ఎస్ కే యం పిలుపుమేరకు బుధవారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచేందుకే నల్ల చట్టాలను తీసుకువచ్చిందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు భయపడి ఆయన చెప్పే పనులను దేశ ప్రజలపై రుద్దుతున్నారని అన్నారు.విదేశాలకు పంపే ఆహార పదార్థాలకు అధిక మొత్తంలో సుంకం విధిస్తూ దేశ రైతుల ఆదాయానికి గండి కొడుతున్న ఏమాత్రం నరేంద్ర మోడీ పట్టించుకోవటం లేదని అన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేసే రైతులపై కేసులు పెడుతున్నారే తప్ప రైతాంగ సమస్యలను తీర్చే విధంగా ఏ మాత్రం కేంద్ర ప్రభుత్వం చొరవ చూపటం లేదని అన్నారు. ఇదే నిరంకుశ తత్వం అవలంబిస్తే రానున్న ఎన్నికల్లో బిజెపికి రైతులతో పాటు దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు అన్నారు. రైతులను నిర్లక్ష్యం చేసిన ఏ ప్రభుత్వానికైనా రైతులు తగిన మూల్యం చెల్లిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమొక్రసీ నాయకులు అర్రెమ్ నరేష్, పెండకట్ల పెంటన్న, వై వెంకన్న, ఈసం కృష్ణ, మాస్ లైన్ నాయకులు, శంకరన్న, తెల్లం రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గడ్డం వీరన్న, బొమ్మెర్ల సతీష్, శ్రీను, న్యూ డెమొక్రసీ నాయకులు మానాల ఉపేందర్, మాదాల అశోక్, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాన్ని సందర్శించిన జిసిసి చైర్మన్





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం పట్టణంలో గిరిజన గురుకుల బాలికల (సి ఓ ఈ) కళాశాలను బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి సందర్శించారు. తొలుత భోజనశాలకు వెళ్లి వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి అల్పాహారం తీసుకొని విద్యార్థులతో మాట్లాడారు. వంటశాలను, స్టాక్ రూములను పరిశీలించి వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం సిఓఈ విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భోజనంలో, విద్యాపరంగా వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ తో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని, గతంలో కంటే మెరుగైన విద్యను అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో విద్యా సంవత్సరం ప్రారంభం తర్వాత చాలా ఆలస్యంగా పుస్తకాలు, దుస్తులు వచ్చేవని ఇప్పుడు పాఠశాల మొదటి రోజే అవన్నీ విద్యార్థులకు అందించడం చాలా సంతోషకరమన్నారు. గతంలో మెస్ చార్జీలకంటే సుమారు నలభై శాతం అదనంగా చెల్లించడం వలన పిల్లలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించేందుకు వీలు ఉంటుందని అందుకు కళాశాల ప్రిన్సిపల్, వార్డెన్ లు పూర్తిస్థాయిలో పిల్లలకు భోజనం అందించేందుకు తగు చొరవ తీసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున పిల్లల హాస్టల్ కిటికీలకు తప్పనిసరిగా మెస్ లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల పూర్తిస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అవగాహనతో పనిచేయాలని, మందులన్నీ సక్రమంగా అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మరెన్నో శిఖరాలు అధిరోహించి, చదువుకున్న కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, ఉన్నత స్థానాలలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థినిలు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని వీటిలో కొంతమంది లెక్చరర్లు లేకపోవడం వలన సబ్జెక్టులు కోల్పోతున్నామని చెప్పారని దానికి సంబంధిత అధికారులతో మాట్లాడి సబ్జెక్టు అధ్యాపకులను నియమించేందుకు తగు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ సమ్మయ్య, భద్రాచలం డిపో మేనేజర్ జయరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లం నరేష్, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్, కాటిబోయిన సాయి పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక రైతాంగ నల్ల చట్టాలకు ,నిరసనగా సంయుక్తా కిసాన్ మోర్చా పిలుపుమేరకు, టేకులపల్లి లో జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగిందని బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా కల్తీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం. నరసింహారావు , ఐఎఫ్ టి యు. డి ప్రసాద్, రైతు సంఘం నాయకులు అయితా శ్రీరాములు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ వ్యతిరేక చట్టాలను, తీసుకువచ్చి కార్పొరేట్ దారులకు ఊడిగం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా విధించిన 50 శాతం టారిపు విషయంలో, నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశం పై కొనసాగిస్తున్న, ఆంక్షలకు వ్యతిరేకంగా భారతదేశ పౌరులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు .అమెరికా విధించిన 50 శాతం టారిపులకు ,నిరసనగా అమెరికా దిగుమతులను నిలుపుదల చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ వ్యతిరేక చట్టాలను విరమించుకోకపోతే, కిట్ ఇండియా తరహాలో కార్మికులు, రైతులు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎట్టి నరసింహారావు, కుంజా రమేష్ ,కదుదుల వీరన్న, బోడా మంచా, శంకర్, ధరావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా,ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ,ఆధ్వర్యంలో సెమినార్





### ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** భారత నూతన నిర్మాణం వైపు విద్యార్థులు పయనించాలని భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు అన్నారు.భద్రాచలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా సంఘాల నేతృత్వంలో నిర్వహించిన సెమినార్‌కు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశ పురోగతికి విద్యార్థులు పాటుపడాలని, ఉన్నత శిఖరాలను అవరోధించాలని, విద్యతోనే వికాసం, గౌరవం ఉన్నత స్థానం పొందవచ్చు నని, కనుక కృషి పట్టుదల బాధ్యత తో ముందుకు సాగితే విజయం మన సొంతం అవుతుందని పేర్కొన్నారు.పుస్తకాలతో మాత్రమే కాక, సామాజిక చైతన్యంతో కూడిన విద్యార్థి ఈ సమాజంకు ఎంతో అవసర మని ఆయన తెలియజేశారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు డి, సీతాలక్ష్మి మాట్లాడుతూ సాంకేతికత, దేశాభివృద్ధి వైపు సాగుతున్న సమాజం లో విజ్ఞానం, ఆవిష్కరణ, విలువలతో దేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలపాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ మాట్లాడుతూ, దేశభక్తి %–% అభివృద్ధి మంత్రం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.స్వాతంత్రోద్యమ కాలంలో వేలాది యువకులు, విద్యార్థులు తమ భవిష్యత్తును పక్కన పెట్టి దేశం కోసం వీధులపైకి వచ్చారనీ ,జైలు గోడల వెనుకనూ, నిరసన ర్యాలీలలోనూ, వారి గళం దేశ చరిత్రను మలిచిందనీ నేడు మనకు స్వాతంత్ర్యం లభించింది, కానీ ఆ పోరాట స్ఫూర్తి మనలో ఇంకా మేల్కొని ఉండాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ మాట్లాడుతూ, నేటి విద్యార్థి సమాజం, ఆత్మవిశ్వాసం, నైతిక విలువలు, సాంకేతిక నైపుణ్యం కలిగి, సమాజంలోని అవినీతి, అసమానత, నిర్లక్ష్యాన్ని ఎదుర్కోవాలనీ ,దేశానికి ప్రగతి తలుపులు తెరచేది, కొత్త ఆలోచనలు, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలే అని మన పూర్వికుల కలలలోని సమాజాన్ని నిర్మించడం మన తరానికి అప్పగించబడిన పవిత్ర బాధ్యత అని కాబట్టి, "స్వాతంత్రోద్యమ స్ఫూర్తి, నూతన భారత నిర్మాణం" అనే పతాకం కింద, ప్రతి విద్యార్థి తన కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, పట్టణ కార్యదర్శి సతీష్ అధ్యక్షతన వహించగా, భద్రాచలం ఎస్ఐలు సతీష్ శ్యామ్, ఐద్వా జిల్లా నాయకురాలు ఎన్ లీలావతి, వై పూర్ణిమ దేవి, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు బండారు శరత్ బాబు, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఆది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణపై కేజీబీవీ విద్యార్థినిలకు అవగాహనా

### మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించిన సీఐ శ్రీలక్ష్మి

### బాలికలు గొప్ప ఆశయాలను ఎంచుకుని వాటిని సాధించాలన్న సీఐ





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ దొబ్బల శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం పాఠశాల విద్యార్థినిలకు డ్రగ్స్ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థినిలతో సిఐ శ్రీలక్ష్మి మాట్లాడుతూ మత్తు పదార్థాలు,పానీయాలు వినియోగించడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. డ్రగ్స్, మత్తు ఇతర వాటిని వినియోగించడం,రవాణా చేయడం చట్టరీత్యా నేరమని సూచించారు. మాదక ద్రవ్యాలను వాడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని,తమ గ్రామాల్లో పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగించడం, రవాణా చేయడం వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల సమాచారాన్ని పోలీసు వారికి తెలియపరచాలని సూచించారు.ఉన్నతమైన విద్యను అభ్యసిస్తూ గొప్ప లక్ష్యాలను,ఆశయాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు విద్యార్థునిలు కృషి చేయాలని సీఐ కోరారు.మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సీఐ శ్రీలక్ష్మి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి,కేజీబీవీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ పద్మజ,హెడ్ కానిస్టేబుల్ దయానంద్,కానిస్టేబుల్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# జిసిసి కార్యాలయాన్ని సందర్శించిన చైర్మన్ కోట్నాక్ తిరుపతి





**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక్ తిరుపతి దమ్మపేట జిసిసి బ్రాంచ్ కార్యాలయాన్ని బుదవారం సందర్శించారు. దమ్మపేట బ్రాంచ్ మేనేజర్ పాపారావు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ కొట్నాక్ తిరుపతి మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి బాధ్యతతో బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ ముందుకు పోవాలన్నారు. దమ్మపేట బ్రాంచ్ లో ఎటువంటి అవినీతి, అవకతవకలకు చోటు లేకుండా పనిచేయాలని ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తప్పు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఎవరు పనిచేసిన వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దమ్మపేట బ్రాంచ్ పరిధిలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది డీలర్లు ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. జిసిసి గోదాములను పరిశీలించి వర్షాకాలంలో గోదాంలో నిల్వ ఉన్న సరుకు పాడవకుండా, తడవకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన తెలియజేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలోని సుమారు మూడున్నర ఎకరాల భూమిలో జామాయిల్ తోటకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిసిసి సంస్థ స్థలంలో ఉన్న జామాయిల్ తోట రికార్డులు లేకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు నివేదించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, అశ్వరావుపేట నియోజకవర్గం సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఫజల్ భక్షి, జిసిసి భద్రాచలం డివిజనల్ మేనేజర్ సమ్మయ్య, దమ్మపేట మేనేజర్ పాపారావు, భద్రాచలం మేనేజర్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంకంపాలెం బాలికల కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆదినారాయణ

### నాణ్యత లేని భోజనం పెడుతున్నారంటూ సిబ్బందిపై ఆగ్రహం





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని అంకంపాలెం ట్రైబల్ వెల్ఫేర్ బాలికల కళాశాలను స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెస్ విభాగాన్ని పరిశీలించి మిస్ నాణ్యత గురించి బాలికలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతలేని భోజనాన్ని పెడుతున్నారంటూ బాలికలు తెలపడంతో సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూరగాయలలో కూడా నాణ్యత లేకపోవడంతో మీ ఇళ్లలో అయితే ఇటువంటి కూరగాయలు తింటారా అంటూ సిబ్బందిని ప్రశ్నించారు. ప్రభుత్వం మెనూ ఛార్జీలు పెంచినప్పటికీ నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు ఎందుకు అందించడం లేదని అక్కడున్న మెస్ సిబ్బందిపై విరుచుకుపడ్డారు. ఈ క్రమంలోనే కళాశాల సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు.

# కెఓసీలోమల్టీడిపార్ట్మెంటల్ టీమ్స్ నిర్వహణ






**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కోయగూడెం ఉపరితల గని లో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని బుధవారం సింగరేణి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య మాట్లాడుతూ, ఇల్లందు ఏరియాలోని ఉద్యోగులందరికీ, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత ,సింగరేణిలో వాడుకలో ఉన్న ,మిషనరీ యొక్క పనితీరు ,ఉత్పత్తి వ్యయం, ఇల్లందు ఏరియా లో కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కార్మికులకు సంస్థ అందించిన, సంక్షేమ కార్యక్రమాలు,వచ్చే ఆర్థిక సంవత్సరంలో, కంపెనీ ఉత్పత్తి లక్ష్యాలను, సాధించడానికి, కార్యచరణ ప్రణాళిక రూపొందించడం పై ,మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ వివరించినట్లు తెలిపారు. యంత్రాల పని గంటలు పెంచాలని, సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న, నమ్మకాని ,వమ్ము చేయకుండా, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అందించాలని, ఎటువంటి ప్రమాదాలు లేకుండా, సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ఉద్యోగుల నుండి ఈ కార్యక్రమానికి సంభందించిన, సలహాలు,సూచనలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జి.యం. రామస్వామి, కె.ఓ.సీ పి. ఓ. గోవింద రావు, ఏరియా ఇంజనీర్ .నరసింహరాజు, ఏజియం ఐఈడి .గిరిధర్ రావు, డిజియం పర్సనల్ అజీర తుకారాం, సీనియర్ అకౌంట్ మురళి, గని మేనేజర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్,అధికారుల సంఘం. బి. నాగేశ్వర్ రావు, గుర్తింపు సంఘం . కె. వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్యసంఘం . రామకృష్ణ, సంక్షేమ అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి బుధవారం పలు శుభకార్యాలకు హాజరై దీవించారు. రామవరం ప్రాంతానికి చెందిన మధు కుమార్తె ఆరుణ్య చెవులు కుట్టు వేడుకకు హాజరై చిన్నారిని దీవించారు. అనంతరం అరిసెల రాజు – రాధా దంపతుల ఏకైక కుమార్తె రమ్య – భీమేశ్వర్ పెళ్లి వేడుకకు హాజరై ఆశీర్వదించారు. మొగడ సతీష్ – శిరీష దంపతుల ప్రధమ కుమారుడు ధనుష్ హల్ది వేడుకకు హాజరై నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు మరియు పలువురు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 14, ఆగస్టు, 2025

## మానవత్వం చాటుకున్న విశ్వామిత్ర చౌహాన్

### తెలంగాణ మహిళా ఉద్యమ నాయకురాలికి నేను సైతం అండగా..



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటుతూ వృక్షామిత్రుడిగానే కాకుండా సమాజ సేవలో నేను సైతం అంటూ చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు. కొత్తగూడెం కు చెందిన "మనం దిన పత్రిక కొత్తగూడెం ఇంచార్జ్ " జంపన్న సతీమణి అయినా తెలంగాణ విద్యార్థి,మహిళ ఉద్యమ నాయకురాలు జాడి మంజుల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ తన కిట్టి బ్యాగులో దాచుకున్న ప్యాకెట్ మనీ రూ 5000 లు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తనవంతు ఆర్థిక సహాయంగా ఆ కుటుంబానికి ఇచ్చి మానవత్వం చాటుకున్నాడు. ఇంత చిన్న వయసులో పర్యావరణ పరిరక్షణ కొరకు తన సొంత డబ్బులతో మొక్కలు కొనుగోలు చేసి మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిరోజు సమాజానికి ఉపయోగపడే వృక్ష జాతికి చెందిన మొక్కలు నాటుతూ ఎంతోమంది ప్రముఖుల నుండి ప్రశంసలు అందుకున్న విశ్వామిత్ర చౌహాన్ సాటి వారికి సహాయం చేయాలనే గొప్ప దృక్పథం కలిగి ఉండడం పట్ల జిల్లా వాసులు శభాష్ అని కితాబు ఇస్తున్నారు హ్యాట్సాఫ్ విశ్వామిత్ర అని కొనియాడుతున్నారు.

## రజాక్ ఆధ్వర్యంలో జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ 73 వ పుట్టినరోజు వేడుకలు ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివహించారు. దీనిలో భాగంగా ఐఎన్టియుసి, నాయకులు కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి, జే వి ఆర్ ఓ సి.పి, కిష్టారం ఓ సి పి, మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్స్ లలో కేక్ కటింగ్ చేసి, చెట్లు నాటడం, గుడిలో అర్చన (పూజ) కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదురు గల జ్యోతి వృద్ధాశ్రమ, అనాథాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూహాసెక్రెటరీ జనరల్హాజనక్ ప్రసాద్ హాంగరేణిలో ఉద్యోగుల పక్షాన నిలబడి యాజమా న్యంతో మాట్లాడి ఎన్నో హక్కులను సాధించడం జరిగిందన్నారు. రానున్న రోజులలో పదవులు అధిరోహించాలని, వారు అష్టైశ్వర్యాలతో ఆయు రారోగ్యాలతో జీవించాలని కోరుతూ, వారికి పుట్టినరోజు సందర్భంగా ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా హార్దిక శుభాకాంక్ష లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజు కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితంబర్రావు, చిన్ని, ఐఎన్టియుసి నాయకులు ఎస్కె గౌస్,గుడివాడ సీతారామరాజు, జీదుల రాజేశ్వరరావు,గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య,ఎం.డి సత్తార్ పాష,సకినాల సమ్మయ్య, పోశం.శ్రీనివాస్,ఎం.కొమురయ్య, జానీపాష,జల్లి కిరణ్, సురేందర్,రాజశేఖర్, ఘన్ శ్యామ్, భరత్, భాను కమల్, కొప్పుల కుమార్,మోహన్, రహీం,ప్రసాద్, వేణుగోపా ల్, సవిర్,రవీందర్ కొప్పుల కుమార్, ఉద్యోగులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరు లు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టేబుల్ టెన్నిస్ ప్రారంభం



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టేబుల్ టెన్నిస్ ను ఫార్మర్ బిసి పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మి రాథోడ్ , ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శ్రీ రామచంద్ర కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు అందరూ టేబుల్ టెన్నిస్ ని ఉపయోగించుకోవాల్సిందిగా ఫిజికల్ డైరెక్టర్ బట్టు వెంకన్న వివరించారు. అదేవిధంగా కళాశాలలో రైఫిల్ షూటింగ్ కూడా జిమ్మును కూడా ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం పూర్ణచందర్ రావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వెంకన్న, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివజ్యోతి, కళాశాల సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

## డోనాల్డ్ ట్రంప్ భారతదేశంపై విధిస్తున్న సుంకాలపై మోడీ పెదవి విప్పాలి

### ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ మొండి వైఖరి మార్చుకోవాలి

### ఓటర్ జాబితా అవకతవకలపై నిజాలు నెగ్గుతేల్చాలి

### కార్మిక చట్టాల రద్దు నిర్ణయం ఉపసంహరించుకోవాలి

### వామపక్ష, ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో డోనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) :** డోనాల్డ్ ట్రంప్ భారతదేశంపై విధిస్తున్న సుంకాలపై మోడీ పెదవి విప్పాలినీ సీపీఐ, కాంగ్రెస్ సీపీఎం, సీపీఐ(ఎంఎల్ ), టియూసిఐ నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కొత్వాల్ శ్రీనివాసరావు, దొడ్డ రవి కుమార్, కల్లూరి కిషోర్, గొని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. జాతీయ పిలుపులో భాగంగా డోనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంపై 25% సుంకాలను మరియు రష్యాతో చమురు వాణిజ్య ఒప్పందానికి శిక్షాత్మక పన్నును విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన బెదిరింపులను తీవ్రంగా ఖండించారు. ఇది రష్యాతో దాని వాణిజ్య సంబంధాలతో సహా భారతదేశాన్ని నిర్దేశించే లక్ష్యంతో కూడిన ఆర్థిక బలవంతపు చర్య. ఈ దూకుడు చర్యలు అమెరికా వాణిజ్య విధానాల కపటత్వాన్ని బహిర్గతం చేస్తాయినీ, ఇవి సార్వభౌమ దేశాలను బెదిరించడానికి సుంకాలను ఆయుధంగా మారుస్తాయినీ విమర్శించారు. భారత ప్రభుత్వం ఈ బెదిరింపులకు సున్నితంగా లొంగిపోవడం కూడా అంతే ఆందోళనకరమైనదినీ, ఇది పాశ్చాత్య సామ్రాజ్యవాద ప్రయోజనాలకు దాని పెరుగుతున్న విధేయతను ప్రతిబింబిస్తుందినీ అన్నారు. ఇటీవల సంతకం చేయబడిన భారతదేశం-యుకె సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం (సెట)లో ఈ లొంగుబాటు మరింత స్పష్టంగా కనిపిస్తుందినీ, ఇది విదేశీ కార్పొరేట్ లాభాల బలిపీఠం వద్ద భారతదేశ రైతులు, కార్మికులు మరియు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని త్యాగం చేసే ఒప్పందంనీ అన్నారు. బెదిరింపులను గట్టిగా తిరస్కరించే బదులు, కేంద్ర ప్రభుత్వం మౌనంగా స్పందించింది, యూఎస్ఏ కి అనుకూలంగా భారతదేశం యొక్క వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని రాజీ చేయడానికి తన సంసిద్ధతను సూచిస్తుందినీ, ఈ లొంగుబాటు మరింత దోపిడీకి దారితీసే భారతదేశం-యుఎస్ వాణిజ్య ఒప్పందానికి మార్గం సుగమం చేస్తుందినీ, ఇది కార్గిల్ వంటి అమెరికన్ వ్యవసాయ వ్యాపార సంస్థలకు భారతదేశ పాడి పరిశ్రమ, వ్యవసాయానికి అపరిమిత ప్రాప్యతను ఇస్తుందినీ, దీని ఫలితంగా ధరలు కుప్పకూలిపోతాయినీ, వ్యవసాయ సమాజాన్ని నాశనం చేయడంతో పాటు దేశం యొక్క ఆహార భద్రతకు ప్రమాదం ఏర్పడుతుందినీ పేర్కొనారు. ఇది భారతదేశంలో పారిశ్రామికీకరణను మరియు నిరుద్యోగాన్ని కూడా పెంచుతుందినీ ఆవేదన వక్తం చేశారు. భారతదేశం-యుకె సిఇటిఎ, భారతదేశం యొక్క ఆహార భద్రత, ఆరోగ్య సంరక్షణ మరియు ఆర్థిక స్వావలంబనపై కూడా ప్రత్యక్ష దాడి అని అన్నారు. ఈ ఒప్పందం బ్రిటిష్ వ్యవసాయ వ్యాపారాలు చౌకైన పాడి, గోధుమ మరియు మాంసంతో భారత మార్కెట్లను నింపడానికి అనుమతిస్తుంది-ఇది భారతదేశం-ఆసియాన్ ఎఫ్టిఎ వల్ల కేరళలో రబ్బరు ధరలు 70% పడిపోయిన వినాశనాన్ని ప్రతిబింబిస్తుందినీ. ఈ ఒప్పందం భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగాన్ని బ్రిటిష్ కార్పొరేట్ టేకోవర్లకు తెరుస్తుందినీ, ఆసుపత్రుల ప్రైవేటీకరణను వేగవంతం చేస్తుందినీ, ఔషధ గుత్తాధిపత్యాన్ని విస్తరించిందినీ అన్నారు. కార్మికుల సమ్మె మరియు రైతుల నిరసనలు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక మరియు రైతు వ్యతిరేక విధానాలను వదులుకోలేదునీ విమర్శించారు. ప్రభుత్వం కార్మిక వర్గ వ్యతిరేక నాలుగు కార్మిక కోడ్లు, రుణ మాఫీలకు చట్టపరమైన హామీని తిరస్కరించడంతో తన కార్పొరేట్ అనుకూల ఎజెండాను కొనసాగించిందినీ. కార్పొరేట్ దురాశ కోసం కేంద్ర ప్రభుత్వం జల్, జంగల్, జొర్ జమీన్ (నీరు, అడవులు మరియు భూమి) హక్కులపై ప్రజలపై వినాశకరమైన దాడిని కొనసాగిస్తోందినీ. అభివృద్ధి అనే ముసుగులో, పర్యావరణాన్ని నాశనం చేస్తూ, పాత చట్టాలను ఉపయోగించి బలవంతంగా భూసేకరణ చేయడంలో కూడా ఇది కొనసాగుతోందినీ. ప్రభుత్వ రంగ సంస్థలు మరియు ప్రజా సేవలను ప్రైవేటీకరించడం, అమ్మడం అనే దాని విధానంనీ, జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా దూకుడుగా కొనసాగుతోంది విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల నాయకులు శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, చెరుకూరి శేఖర్ బాబు, కొంగర అప్పారావు బానోత్ రంజిత్, బిక్కులాల్, లాల్ సింగ్, కరీం, సురేష్, సుధాకర్ ప్రభాకర్ రామకృష్ణ రామాచారి, కాంగ్రెస్ నాయకులు కొండ వెంకన్న, ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, బద్ది కిషోర్, పైడిపల్లి దుర్గా మహేష్, కాపర్తి వెంకటాచారి, చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, సీపీఎం నాయకులు తులసిరామ్, కతోజు సత్య, ఎస్ కే నిరంజన్, బి కాంతి, బి మాధవి, బి నారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మోత్కూరి మల్లికార్జునరావు, రామ్ శెట్టి నరసింహారావు, ఎర్నం శ్రీను, కే నరసింహారావు, సురేష్, రాజేష్, వెంకటేశ్వర్లు, టియూసిఐ నాయకులు గోనెల రమేష్, రాయబారపు వెంకటేశ్వర్లు, వేల్పుల రమేష్, కుంజా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా పూజారులకు గోవులను పెంచుకునేందుకు అందజేసిన అన్నపూర్ణ గోశాల నిర్వాహకులు శర్మ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** అన్నపూర్ణ గోశాల పాల్వంచ నుండి జగదాంబ సేవాలాల్ బుడియా బాపు గిరిజన సేవా సంఘ్ ఆధ్వర్యంలో బంజారా గురువులకు పూజారులకు సాధువులకు ఆలయాలు ఉన్న కాడ గోవులను పెంచుకోవడానికి గోశాల ప్రధాన కార్యదర్శి, ఎస్ పిసిఏ ఎక్సిక్యూటివ్ మెంబెర్ ఆంజనేయ శర్మ మంచి మనసుతో గోవులను అందజేశారు. గోసంపద ప్రకృతికి పర్యావరనం కాపాడుకోవడానికి ఎంతో దోహదపడుతుంది కాబట్టి ఈ యొక్క గోవులను రక్షించుకోవడం ప్రతి ఒక్కరిక బాధ్యత అని జెఎస్ బి వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ రాములు మహారాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గణేష్ మహారాజ్, తెలంగాణ సాధువుల రాష్ట్ర అధ్యక్షులు శంకర్ సాదు , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ నాయక్, రాష్ట్ర నాయకులు పూల్ సింగ్ స్వామి, దేవ్ సింగ్ నాయక్, జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, రాంఫల్ సాదు, రాందాస్ సాదు, సంపత్ సాదు, గురు ప్రసాద్ సాధు, బాలాజీ సాదు. తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ భరోసా మంచి విద్య ఆయుధం




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని బసవతారకకాలనీ గ్రామపంచాయతీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు 250 కాలేజీ యూనిఫామ్స్ శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ నల్లా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో వితరణ ఇవ్వడం జరిగింది. చదువుకునే ప్రతిభ కలిగిన పేద విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహాయం సహకారాలు అందిస్తామని రేపటి భవిష్యత్తు మంచి మార్గానికి చదువు ఆయుధామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండే వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత




**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-** విద్యార్థులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండే వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం బూర్గంపాడు మండలం లోని తెలంగాణ గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల మరియు వసతి గృహమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వస్తే గృహంలో గదులు తనిఖీ చేసి, గదుల పరిశుభ్రత, గాలి ప్రసరణ, త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ సదుపాయాలు వంటి మౌలిక వసతులు పరిశీలించారు. అనంతరం వంటగది, భోజనశాల, మరుగుదొడ్లు పరిశీలించి వాటి పరిశుభ్రతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినిలతో మమేకమై మాట్లాడుతూ మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? వంటి ప్రశ్నలు అడిగి తెలుసు కున్నారు. భోజనశాలలో విద్యార్థులకు వడ్డించటానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన సరఫరా విధానం, పరిశుభ్రత ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. భోజనం సరఫరాలో లోపాలు లేకుండా చూడాలని, పోషక విలువలతో కూడిన ఆహారమే అందించాలని వంట సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినిలకు నాణ్యమైన విద్యతోపాటు సరైన సదుపాయాలు శుభ్రమైన వసతి, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం ద్వారా మాత్రమే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని అన్నారు.అలాగే పాఠశాల ప్రాంగణంలో మునగ, కరివేపాకు, నిమ్మ గడ్డి వంటి ఉపయోగకరమైన మొక్కలను నాటించి, వాటిని విద్యార్థినులు స్వయంగా సంరక్షించేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో శ్రీకృష్ణాజన్మాష్టమి వేడుకల కోలాహలం



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో ముందస్తుగా శ్రీకృష్ణాజన్మాష్టమి వేడుకల శోభ సంతరించుకుంది. చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషాధారణలతో ప్రాంగణమంతా కోలాహాలంగా మారింది. ఉట్టి కొట్టే ప్రక్రియ, సంప్రదాయబద్ధమైన నృత్యాలు ఉత్సాహంగా ఉల్లాసభరితంగా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ ఎల్.సత్యమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ ,వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఫాతిమా పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దురలవాటును అంతం చేయాలి

### సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు పిలుపు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** నేటి దేశంలో యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల దురలవాటును అంతం చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన మాదకద్రవ్య వ్యతిరేక సమావేశంలో ఆయన ప్రసంగించారు. మాదకద్రవ్యాల వాడకం అత్యంత ప్రమాదకరమైందని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే నేడు మాదకద్రవ్యాలు, గంజాయి విచ్చలవిడిగా వివిధ రూపాల్లో లభ్యమవుతుండటంతో యువకులు, విద్యార్థులు కూడా వీటికి బలైపోతున్నారని ఇది సమాజపరంగా అతి ఘోర పరిణామం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ వ్యక్తి ఈ విషయంలో తీవ్రంగా స్పందించాలని, మాదకద్రవ్యాల దురలవాటుపై పోరాటం చేయాలని, దీనికి సంబంధించిన సమాచారం ఏదైనా ఉన్నట్లయితే సంబంధిత ప్రభుత్వాధికారులకు అందిస్తూ, వీటి వినియోగాన్ని అరికట్టడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. భారతదేశం గొప్ప మానవ వనరులు గల దేశం అని, ఇటువంటి దేశంలో మానవ వనరులను కలుషితం చేస్తున్న, నిర్వీర్యం చేస్తున్న మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండి, ఈ దురలవాటును సమూలంగా అంతం చేయడానికి కంకణ బద్ధులై పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ శ్రీ ఎస్ డి ఎం. సుభాని మాట్లాడుతూ గతంలో వివిధ కారణాలతో దేశాల మధ్య యుద్ధాలు జరుగుతుండేవని, ఇప్పుడు తమకు గిట్టని దేశం పై యుద్ధం చేయడం కన్నా ఆ దేశంలోని యువతకు మాదకద్రవ్యాలను సరఫరా చేసి, యువతను నిర్వీర్యం చేయడం ద్వారా తమ దుష్టపన్నా గాలను అమలు జరుపుతున్నాయని విమర్శించారు. కనుక మాదకద్రవ్యాలనుండి యువతను ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఒక దేశభక్తి యుతమైన కార్యక్రమంగా ప్రతీ ఒక్కరు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొగ్గు మార్కెటింగ్ శాఖాధిపతి తాడబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి (సెంట్రల్ ప్రోగ్రాం) గనుల వారిగా ఉత్తమ ఉద్యోగులు వీరే






బిరుదుకోట కుమార కృష్ణ, 0288959
టెండల్, పద్మావతి ఖని

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను ఏరియా ఉత్తమ ఉద్యోగి (సెంట్రల్ ప్రోగ్రాం) గా శ్రీ బిరుదుకోట కుమార కృష్ణ, టెండల్, పద్మావతి ఖని మరియు గనుల వారి ఉత్తమ ఉద్యోగులుగా గొల్ల వీరస్వామి, పంప్ ఆపరేటర్, పద్మావతిఖని, అంకం రాజయ్య, కోల్ కట్టర్, పద్మావతిఖని, పిల్లి శ్రీకాంత్, ఈపి ఆపరేటర్, జేవిఆర్.ఓసి, ఎం. వేణు సుధాకర్ రెడ్డి, ఎలక్ట్రీషియన్, జేవిఆర్.ఓసి వనమ వెంకటరమణ, ఫిట్టర్, కిష్టారం ఓసి కొంటు సుధాకర్, కిష్టారం ఓసి డేగటి రాంబాబు, జనరల్ అసిస్టెంట్, ఆర్.సి.హెచ్.పి ఎం. వెంకట రెడ్డి, ఎం.వి.డ్రైవర్, జేవిఆర్ సి.హెచ్.పి ఎంపిక చేయడం జరిగింది. వీరికి ఈనెల 15న రుద్రంపూర్ ప్రొ.జయశంకర్ గ్రౌండ్స్ లో జరుగు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం చేతుల మీదుగా సన్మానం జరుగును.అలాగే కొత్తగూడెం ఏరియా ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక అయిన బిరుదుకోట కుమార కృష్ణ, టెండల్, పద్మావతి ఖని కి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ చే సన్మానం జరుపబడును.

## సింగరేణి ప్రధాన కార్యాలయములో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి ప్రధాన కార్యాలయం లో "నాషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం లో భాగముగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన సింగరేణి ప్రధాన కార్యాలయములోని జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు మాదకద్రవ్య వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సంధర్భముగా పలువురు మాట్లాడుతూ.. భారత సామాజిక న్యాయ మరియు సాధికారక శాఖ మరియు ఇంధన (ఓపి ) శాఖ జాయింట్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, సంస్థ ఛైర్మన్ ,మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఆదేశాల మేరకు మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి సామూహిక అవగాహన కల్పించే లక్ష్యంతో "నాషా ముక్త్ భారత్ అభియాన్ 5 వ వార్షికోత్సవం సంధర్భం గా సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో సామూహిక ప్రతిజ్ఞ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రతిజ్ఞ చేపించడం ముఖ్య ఉద్దేశం మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటం లో ప్రతీ ఒక్కరినీని భాగస్వామ్యులను చేసి డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసి డ్రగ్స్ రహిత సమాజాం గా మార్చటం లో భాగస్వామ్యులను చేయటం అని తెలిపారు. డివై.పిఎం కే.శివ కుమార్ తదుపరి సింగరేణి ప్రధాన కార్యాలయములోని జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు అందరిచే మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ ను చేపించారు.

# అని శెట్టి రజిత మృతికి సంతాపం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రముఖ స్త్రీ వాద రచయిత్రి, కవయిత్రి అనిశెట్టి రజిత మృతికి వురిమళ్ల ఫౌండేషన్, అక్షరాల త్రోవ సాహిత్య సంస్థ సంతాపం తెలిపాయి. ఈ మేరకు వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉరిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్ రావు, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం లో తమ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక రెండు పుస్తకాల సభలో రజిత పాల్గొని ఉత్తేజ పూర్వమైన ప్రసంగం ద్వారా సభికులను ఆలోచింప జేశారని తెలిపారు. వారి మృతి సాహిత్య లోకానికి ముఖ్యంగా స్త్రీ వాద రచనలకు తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు.

# ఖమ్మం ప్రజలకు అండగా ఉంటాం

**-కేటీఆర్ పిలుపుకు స్పందించిన - మాజీ ఎంపీ నామ**
**-బీఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యల్లో ముందుండాలని మాజీ ఎంపీ నామ పిలుపు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్పందించాలని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు త్రాగునీరు, పాలు, ఆహారం, దుస్తులు వంటి అవసరాలు తక్షణమే అందించాలన్నారు. ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరారు. అవసరమైనచోట ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అత్యవసర వైద్య సహాయం, మందులు అందించా లన్నారు. బిఆర్ఎస్ నాయకులు సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ వంతు సహాయాన్ని అందిస్తూ, ప్రతి ఒక్కరికీ ధైర్యం కలిగించాలి అని నామ కోరారు.

# పాలస్తీనా సంఘీభావ ర్యాలపై ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేసిన బి.జేపి నాయకులు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ఈనెల 8వ తేదీన ఖమ్మం జిల్లా లో జరిగిన పాలస్తీనా సంఘీభావ ర్యాలీ పేరుతో పాలస్తీనా జెండాలతో ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్లు గిరిజన స్కూల్ విద్యార్థులను కూడా పాలస్తీనా జెండాలతో ర్యాలీలు చేయించిన పలు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, ఇప్పటి నుండే బాల బాలికల మనుసులో విష బీజాలు నింపే విధంగా చేసిన స్కూల్ యాజమాన్యాలపై నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమము లో జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు . మాజీ జిల్లా అధ్యక్షుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ గల్లా సత్యనారాయణ .జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ . గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్ ,రూరల్ మండల అధ్యక్షులు జాటోత్ మధు నాయక్, గిరిజన మోర్చా నాయకుడు మోహన్ నాయక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్ల ఆగష్టు 13): విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా నాయకులు సాయి, ఆకాశ్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ అవిర్భవ దినోత్సవం సందర్భంగా బుధవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని వారు అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 90 ఏండ్ల ఏఐఎస్ఎఫ్ ఉద్యమ చరిత్రలో అనేక చరిత్రాత్మక పోరాటాలు నెరిపి విద్యరంగ పరిరక్షణకు పాటుపడిరదన్నారు. విద్యాలయాల్లో మతోన్మాద విధానాలను ఎండగడుతూ శాస్త్రీయ విద్యకు పోరాడుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్య కాషాయాకీరణ పై విద్యార్థులను చైతన్యం చేసి శాస్త్రీయ దృక్పదం వైపు నడిపించటానికి ఉద్యమిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కిరణ్, మహేష్, సాత్విక, నరేందర్, ఉమామహేశ్వరి, గోపి, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# అర్మీ జవాన్‌కు జన నివాళ్లు

**-సైనిక లాంఛనాలతో జవాన్ అనిల్ అంత్యక్రియలు**
**-హాజరైన ఇల్లందు, వైరా ఎమ్మెల్యేలు**







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఆగష్టు 11)జమ్ము కశ్మీర్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన బానోత్ అనిల్‌కుమార్ (30) కు జనం ఘన నివాళ్లు ఆర్పించారు. బుధవారం అనిల్‌కుమార్ మృతదేహాన్ని విజయవాడ వరకు ప్రత్యేక విమానంలో తీసుకవచ్చి అక్కడి నుండి సైనిక వాహనంలో అనిల్‌కుమార్ స్వగ్రామం కారేపల్లి మండలం సూర్యతండాకు తీసుకవచ్చారు. దారి పోడవునా అనిల్ కుమార్ మృతదేహానికి పూలు చల్లుతూ జనం నివాళ్లు అర్పిస్తూ జై జవాన్ అంటూ నినాదాలు చేశారు.

**యువత మోటర్ సైకిల్ ర్యాలీ**
చిన్నతనంలో దేశం కోసం సరిహద్దులో కాపలా కాస్తు ప్రమాదంలో అసువులు బాసిన బానోత్ అనిల్‌కుమార్ దేశభక్తి, ధైర్య సాహసాలు ఇక్కడి యువత లో ఉత్తేజాన్ని నింపాయి. దీంతో అనిల్ అంత్యక్రియలు సందర్బంగా సైకిన వాహనం ముందు డీజేలో దేశభక్తి గీతాలు ఆలపిస్తుండగా యువత మోటర్ ర్యాలీ జై జవాన్ అంటూ నినాదాలు మిన్నంటాయి. కారేపల్లి క్రాస్ రోడ్ నుండి సూర్యతండా వరకు ర్యాలీ నిర్వహించారు.

**అనిల్ సైనిక దుస్తులను భార్యకు అందజేత**
అసువులు బాసిన అర్మీ జవాన్ బానోత్ అనిల్‌కుమార్ సైనిక దస్తులు, భౌతికకాయంపై కప్పిన జాతీయ పతాకాన్ని సైనికాధికారులు అనిల్ కుమార్ సతీమణి రేణుకాకు అందజేశారు. ఈ సమయంలో భార్య రేణుకా తన భర్త దుస్తులను హత్తుకోని విలపిస్తున్న తీరుతో ప్రతి ఒక్కరి హృదయం ద్రవీంచింది. కన్న కొడుకు తమ కన్నుల నుండి శాశ్వతంగా కనుమరుగు అవుతుండటంతో అనిల్‌కుమార్‌తల్లిదండ్రులు మంగీలాల్, సాల్కులు కన్నీరుమున్నీరైనారు.

**సైనిక లాంఛానాలతో అనిల్ అంత్యక్రియలు**
అమరుడైన అర్మీ జవాన్ బానోత్ అనిల్ కుమార్ అంత్యక్రియలు సైనిక లాంఛనాలతో జరిగాయి. అనిల్‌కుమార్ కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమిలో అంత్యక్రియాలు జరిపారు. అనిల్‌కుమార్ చితికి ఆయన కుమారుడు ఎనిమిది నెలల బాలుడి చేత నిప్పంటించారు. ఈసందర్బంగా సైనికాధికారులు గౌరవసూచకంగా మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు.

**నివాళ్లు ఆర్పించిన వైరా, ఇల్లందు ఎమ్మెల్యేలు**
అర్మీజవాన్ అనిల్ మృతదేహం సైనిక వాహనం వస్తుండగా తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ వద్ద ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శకటంపై ఉన్న అనిల్ భౌతిక దేహంపై పూలమాలలు ఉంచి నివాళ్లు అర్పించారు. కారేపల్లి క్రాస్ రోడ్‌లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సైనిక వాహనం ఎక్కి అనిల్‌కుమార్ నివాళ్లు ఆర్పించినఅనంతరం అదే వాహనంలోనే సూర్యతండా చేరుకున్నారు. నివాళ్లు ఆర్పించిన వారిలో జాతీయ ఎస్టీ,ఎస్సీ కమీషన్ సభ్యులు హుస్సెన్ నాయక్ జాటోత్, మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, బానోత్ చంద్రావతి, బానోత్ మంజులమదన్‌లాల్, సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, బానోత్ బన్సీలాల్, అన్నవరపు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, పెద్దబోయిన ఉమాశంకర్, అజ్మీర వీరన్న, బాణోత్ రాందాస్, అడ్డగోడ ఐలయ్య, బాణోత్ హిరాలాల్, గుగులోత్ భీముడు, దారావత్ వినోద్, బీఆర్ఎస్ నాయకులు లాకావత్ గిరిబాబు, ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, దారావత్ మంగీలాల్, జడల వసంత, ఇస్లావత్ సుజాత, జర్పుల హచ్చు తదితరులు పాల్గొన్నారు.



# ఆగని వానా..



-కూసుమంచి మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం
-పాలేరు జలాశయం కు పెరుగుతున్న వరద ఉధృతి
-రెండవ రోజు ఉధృతంగా ప్రవహిస్తున్న పాలేరు జలాశయం అలుగు
-రిజర్వాయర్ కు భారీగా వరద.., -11వేల క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో, -24అడుగులకు చేరిన నీటిమట్టం

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

రెండవ రోజు కూడా పాలేరు జలాశయం పరవళ్ళు తొక్కుతోంది. సోమవారం అర్ధరాత్రి కురిసిన వానా బీభత్సవానికి ఎగువ నుంచి పాలేరు జలాశయంకు భారీగా వరద నీరు వచ్చి చేరగా, రెండవ రోజు స్వల్పంగా పెరిగి వరద అదే స్థాయిలో అలుగు పొంగిపొర్లుతుంది. పూర్తి స్థాయి నీటిమట్టం 23 అడుగులు కాను ప్రస్తుతం 24అడుగులకు చేరుకుంది. మంగళవారం ఉర్లుగొండ ఏటి నుంచి, జలాశయం ఎగువ నుంచి 8వేల క్యూసెక్కుల నీరు పాలేరు జలాశయంకు వచ్చి చేరగా, బుధవారం 11 వేల క్యూసెక్కుల నీరు జలాశయంకు వచ్చి చేరుతున్నాయి. దీంతో అలుగులోని 24గేట్లు ఓపెన్ అయ్యి 8వేల క్యూసె క్కులను నీరు, అలుగు పై నుంచి 2వేలు, విద్యుత్ ఉత్తత్తి కేంద్రం, కాలువ నుంచి 1000 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తున్నాయి.

**పర్యాటకంగా మారిన జలాశయం అలుగు..**

పాలేరు జలాశయం అలుగు పై వరద నీరు పొంగిపొర్లుతున్నాయి. 24గేట్లు ఓపెన్ కాగా, అలుగు నుంచి భారీగా వరద దిగువకు వెళ్తతుండటంతో స్థానిక వందలాది మంది ప్రజలు అలుగు ప్రాంతానికి చేరుకుని తిలకిస్తూ ఉన్నారు. దీంతో ఆ ప్రాంతం పర్యాటక ప్రదేశంగా మారింది.

**కూసుమంచి మండలంలో అర్ధరాత్రి వరకు ఆగని వర్షం**

పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో బుధవారం అర్ధరాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. తెల్లవారుజామున ప్రారంభమైన వర్షం అర్ధరాత్రి వరకు భారీ వర్షం కురుస్తూనే ఉంది. ఎలాంటి నల్లటి మబ్బులు లేకుండా చాలా ప్రశాంతంగా నిలబడి వర్షం కురుస్తోంది. కూసుమంచి మండలంలో సోమవారం రాత్రి రికార్డు స్థాయిలో వర్షం కురవగా, భారీ వరదలతో చెరువులు పొంగిపొర్లిన సంగతి తెలిసిందే.

**రహదారులపై కొనసాగుతున్న వరద ఉధృతి.. రెండవ రోజు నిలిచిన రాకపోకలు**

కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం రెండవ రోజు కూడా చెరువుల అలుగుల పై నుంచి వరద పొంగిపొర్లుతుంది. దీంతో రహదారులపై వరద కొనసాగుతుండటంతో రెండవ రోజు రాకపోకలు నిలిచిపోయాయి. జీళ్ళచెరువులో ఊరచెరువు, కొండలమ్మ చెరువులు అలుగులు పారుతున్నాయి. దీంతో జీళ్ళచెరువు- చేగొమ్మ, జీళ్ళచెరువు-కొండాపురం రోడ్డుపై, నర్సింహులగూడెం- కొత్తూరు రోడ్డులో వాగు, నర్సింహులగూడెం-కిష్టాపురం రోడ్డులో వాగులు పొంగుతున్నాయి. దీంతో ఆయా గ్రామాలకు రెండవ రోజు రాకపోకలు నిలిచిపోయాయి.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు వితరణ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఆగష్టు 13)రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకాచౌదరి జన్మదినాన్ని పురష్కరించుకోని పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జ్, పెన్నులు, పెన్సీల్ ను వితరణచేశారు. పీఎస్ మోకాళ్లగుంపు, పీఎస్ పోలంపల్లి, యూపీఎస్ పోలంపల్లి గేటుతండా పాఠశాలల విద్యార్థులకు వీటిని అందజేశారు. ఎంపీ రేణుక జన్మదిన కేక్ కట్ చేసి పంపిణిచేశారు. ఈసందర్భంగా దారావత్ భద్రునాయక్ మాట్లాడుతూ ఏజన్సీలో గిరిజనుల జీవనాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తులలో ఎంపీ రేణుకాచౌదరి ఒకరన్నారు. ఏజన్సీలో విద్య, ఉపాధీకి రేణుకాచౌదరి ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో హైచ్ఎంలు అజ్మీర వీరు నాయక్, అజ్మీర దస్రునాయక్, దారావత్ రాములునాయక్, మాజీ సర్పంచ్ అల్లం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎట్టి కోటేశ్వరరావు, ప్రభాకర్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ లు లాకావత్ మంగీలాల్, బానోతు భీముడు, రాందాస్, జర్పల కిషన్, పండు వినాయక్, మోహన్ సింగ్, విష్ణు, ఈశ్వర్, పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదం లో హెూంగార్డుకు తీవ్ర గాయాలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ఖమ్మం జిల్లా తిరుమలయాపాలెం పోలీసుస్టేషన్లో పని చేస్తున్న హెూంగార్డు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన తిరుమలాయపాలెం సమీపంలోనే హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తిరుమలాయపాలెం పోలీసు స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న హెూంగార్డు గుగులోత్ ఉపేందర్ తన స్వాగ్రామం అయినా గోల్ తండా నుడి విధులు నిర్వహించడానికి తన సొంత వాహనంపై వస్తుండాగా వర్షం కారణంగా తన ద్విచక్ర వాహనం స్కిడ్ ఐ పడిపోవడం జరిగింది . ఈ ప్రమాదంలో హెూంగార్డు తలకు బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీస్ స్టేషన్ కు సచారం సమాచారం ఇవ్వగా తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ క్షతగాత్రున్ని తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి మెరుగైన వైద్యం కొరకు 108 వాహనంలో ఖమ్మం నగరంలో స్తంభాద్రి ఆస్పత్రికి తరలించారు

## విద్యాసంస్థలకు సెలవు ప్రకటన

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



భారీ వర్షాల నేపథ్యంలో నేడు (గురువారం) జిల్లాలోని అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయి డెడ్, ప్రయివేటు యాజమాన్య విద్యాసంస్థలకు జిల్లాలో నెలకొన్న తుఫాను, భారీ వర్ష పరిస్థితుల దృష్ట్యా నేడు (గురువారం) సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, ఇండ్లలోనే ఉండాలని, ఇం డ్ల నుండి అత్యవసరమైతే తప్ప బయటకు రావ ద్దని కలెక్టర్ తెలిపారు. వాగులు, వాంకలు దాట డానికి ప్రయత్నించడం చేయవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, నీటి వనరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కలెక్టర్ కోరారు.

## కూసుమంచి ఎంఈవో గా వెంకటరామాచారి

-ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....:**



కూసుమంచి మండలం విద్యాశాఖాధికారిగా బి.వెంకట రామాచారిని నియమిస్తూ తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మదన్ మోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ జీహెచ్ఎం గా ఉన్న రామాచారి ప్రస్తుతం నేలపట్ల హైస్కూల్ కు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కూసుమంచి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన వీరస్వామి ఇప్పటివరకు కూసుమంచి ఎంఈవో గా పనిచేశారు. అయితే రామచారి గతంలో 2017 నుంచి 2024ఆగస్టు వరకు చేగొమ్మ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గా పని చేస్తూ, కూసుమంచి ఎంఈవో గా పనిచేసిన రామాచారి సెలవుపై అమెరికా వెళ్ళారు. తిరిగి మూడు నెలల తరువాత ఖమ్మం వచ్చినప్పటికి రామాచారికి ఎంఈవో బాధ్యతలు ఇవ్వలేదు. నేలపట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడిగా బదిలీ చేశారు. అప్పటికే వీరస్వామి పని చేస్తుండటంతో అవకాశం ఇవ్వలేదు. అయితే రామాచారి కి తిరిగి మరోసారి కూసుమంచి ఎంఈవో గా బాధ్యతలను అప్పగిస్తూ తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో రామాచారి విద్యాశాఖ డైరెక్టర్ కు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. మరోసారి కూసుమంచి ఎంఈవో పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని, మంచి ఉన్నతమైన ఫలితాలు వచ్చేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. రామాచారికి మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఎన్టీఆర్ అడుగుజాడల్లోనే నడుస్తాం:- నందమూరి రామకృష్ణ

-టిడిపి ఆఫీసును సందర్శించిన నందమూరి రామకృష్ణ

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**



ఎన్టీఆర్ అడుగుజాడల్లోనే నడుస్తామని ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ అన్నారు. బుధవారం దమ్మపేట మండలం లోని ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని తిరిగి ప్రయాణంలో వైరా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా తెలుగు ప్రజల గుండెల్లో తన స్థానాన్ని పదిల పరచుకున్న నందమూరి తారక రామారావు వారసులుగా పుట్టటం తమ జన్మ ధన్యమైందన్నారు. తమ చివరిశ్వాస వరకు ఆయన అడుగుజాడల్లోనే నడుస్తామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ పేరు మీద ఈ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశామని, ఈ స్థలంలో పార్టీ కార్యాలయ నిర్మాణానికి నారా లోకేష్ ఆర్థిక సాయం చేశారని పార్టీ బాధ్యులు రామకృష్ణ దృష్టి తీసుకెళ్లారు. అనంతరం ఆయన అభిమానులు రామకృష్ణను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ చెరుకూరి చలపతి, వైరా మండల అధ్యక్షులు కిలారు సురేందర్, వైరా పట్టణ అధ్యక్షుడు బొల్లెపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పమ్మి అర్జున్ రావు, కార్యదర్శి గుడ్ల నాగేశ్వరరావు, సూర్యదేవర వెంకటకృష్ణ, సిహెచ్ కాంతారావు కట్ల నరసింహారావు, భోగేశ్వరరావు ,ప్రదీప్ కుమార్, రామకృష్ణ మాదినేని రామారావు, పరస రామకృష్ణ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రూడావత్ రఘు నాయక్

-పేదింటి గిరిజన ఆడపిల్లకు
-పెళ్ళికి తాళిబొట్టు మేట్టెలు అందజేత

**ఖమ్మం (సూర్య బ్యూరో):**ఖమ్మం నగరంలో గందర్వ డాడీ బాట్ సమాజానికి చెందిన పేదింటి గిరిజన కుటుంబం దోన్వాన్ రమణ, సుజాత కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని కుమార్తె భవానీ, ఉపెందర్ నాయక్ తో నేడు జరిగిన వివాహానికి మంగళసూత్రం, కాలి మేట్టెలు పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.15000/- లు డాడీ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దుంగ్రోత్ శేఖర్ ద్వారా అందజేసి మానవత్వం చాటుకున్న డాడీ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రూడావత్ రఘునాయక్ ను పెళ్లి పందిట్లో బంధువులతో పాటు వివాహానికి హాజరైన వారు



అభినందించారు. ఈ సందర్భంగా దుంగ్రోతు శేఖర్ మాట్లాడుతూ. గిరిజన ఆడపిల్ల భవానీ వివాహానికి సంబ ందించి కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి డాడీ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుల రూడావత్ రఘునాయక్ తెలుసుకొని పేదింటి గిరిజన ఆడపిల్ల వివాహానికి చేసిన సహాయం చాలా గొప్పదని కొనియాడారు. డాడీ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి నుండి నేడు వివాహం జరుపుకుంటున్న నవ దంపతులకు వారి తల్లి తండ్రులకు పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. కూతురు వివాహానికి సహాయం అందజేసిన డాడీ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రుడావత్ రఘు నాయక్ కు భవానీ తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డాడీ లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా నాయకులు రత్నావత్ వెంకన్న. దుంగ్రోతు రామ్ చందర్. డోన్ వన్ నాగరాజు పాల్గొన్నారు.